सत्यमेव जयते

భారత ప్రభుత్వం

మానవ వనరుల అభివృద్ధి మంత్రిత్వ శాఖ

# నిష్ఠ

## పాఠశాల ప్రధానోపాధ్యాయులు మరియు ఉపాధ్యాయుల సమగ్రాభివృద్ధి కై జాతీయస్థాయి కార్యక్రమం

# సాంఘిక శాస్త్ర బోధనాపద్ధతులు (ప్రాథమికోన్నత దశ)

**(Pedagogy of Social Sciences (Upper Primary Stage)**

విద్య మా హక్కు

సమగ్ర శిక్షా

అందరూ చదవాలి-అందరూ ఎదగాలి

**సమగ్రశిక్షా**

**ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం**

**2020**

# సాంఘిక శాస్త్ర బోధనాపద్ధతులు (ప్రాథమికోన్నత దశ)

## (Pedagogy of Social Sciences (Upper Primary Stage)

### అవలోకనం (Over View)

ఎలిమెంటరీ స్థాయి పాఠ్యప్రణాళికలో సాంఘికశాస్త్రం ఒక ముఖ్యమైన విభాగము. తనచుట్టూ ఉండే భౌతిక, సాంఘిక పరిసరాలలోని విభిన్న సంస్థలు, సన్నివేశాలతో మానవ సంబంధాలే సాంఘికశాస్త్ర విషయాంశం. 'సాంఘిక శాస్త్ర బోధనా పద్ధతులు జీవశాస్త్ర, భౌతికశాస్త్ర పరిశోధనా పద్ధతులకు భిన్నంగా శాస్త్రీయ విచారణ దిశగా మళ్లిస్తాయన్న విషయాన్ని గుర్తించవలసిన ఆవశ్యకత ఉన్నది. సాంఘికశాస్త్ర బోధన స్వేచ్ఛ, నమ్మకం, వైవిధ్యం పట్ల గౌరవం మొదలైన మానవతా విలువలను పెంపొందిస్తుంది. వైయక్తిక, సామాజిక శ్రేయస్సును ప్రభావితంచేసే అనేక సామాజిక సమస్యలపై విమర్శనాత్మకంగా స్పందించే సామర్థ్యాలను పిల్లలలో పెంచుతుంది. (NFGTSS, 2005) (National focus group paper on teaching of social science) ఈ సబ్జెక్టు సహానుభూతి (empathy), సమానత్వం, స్వేచ్ఛ, న్యాయం, సౌభ్రాతృత్వం, గౌరవం (dignity) వైవిధ్యం, సమన్వయం (harmony) మొదలైన గుణాలను పెంపొందిస్తుంది. సాంఘికశాస్త్రంలోని ప్రతి విభాగానికి అవగాహన, విశ్లేషణ, మూల్యాంకనం ద్వారా నిర్ణయాలకు రావడానికి అనుగుణమైన విచారణ /అన్వేషణ పద్ధతులున్నాయి. ఈ అన్వేషణ పద్ధతులన్నీ వివిధ సన్నివేశాల, సంఘటనల మధ్యగల కార్యకారణ సంబంధాలను అర్థం చేసుకోవడానికి ఉపయోగపడే తర్కబద్ధత, విచక్షణతో కూడుకొన్నవే.

సాంఘిక శాస్త్ర బోధనాభ్యసనలో పరిసరాలు, శాంతిని బోధించే విలువలు, లైంగికత, షెడ్యూల్ కులాలు, తెగలు, మైనారిటీలు మొదలగు అంశాలు విభిన్న సబ్జక్టుల సమన్వయంతో ఇమిడి ఉంటాయి. NCF 2005, NPGTSS 2005 లో భాగంగా బోధనాభ్యసన ప్రక్రియలలో ఒక నూతన ఒరవడిని అవలంబించింది.

| క్ర.సంఖ్య | నుండి | వరకు |
|---|---|---|
| 1. | పాఠ్యపుస్తకం మాత్రమే సమాచారానికి ఆధారం | విషయాలను అర్థం చేసుకోవడానికి పాఠ్యపుస్తకం కేవలం ఆధారమే. |
| 2. | పాఠ్యపస్తకం చైతన్య రహితం | పాఠ్యపుస్తకం ఒక చైతన్యంతో కూడిన పత్రం. |
| 3. | గతానికి సంబంధించిన వివరాలు | ఎక్కువ సమూహాలు, ప్రాంతాల వివరణతో కూడినది. |

సాంఘిక శాస్త్ర బోధనాప్రక్రియలు భావాలను అనుభవాలను పంచుకోవడానికి, ఇతరుల ఆలోచనలను శ్రద్ధతో వినడానికి, ఆ సత్యాలను అనుభవాలను విమర్శనాత్మకంగా మూల్యాంకనంచేయడానికి, విద్యార్థులలో కుతూహలాన్ని, ఆసక్తిని రేకెత్తిస్తుంది. వాళ్ళ సొంతభాషలో వ్యక్తంచేయడానికి అవకాశం కల్పిస్తున్నది. విద్యార్థులు తమ పరిసరాలలోని నిజ జీవిత సన్నివేశాల ద్వారా వివిధ భావనలను అర్థం చేసుకోవడానికి సాంఘికశాస్త్రం అవకాశం కల్పిస్తుంది. ఒక జ్ఞానసౌలభ్య కర్తగా మంచి చర్చలు, సంవాదాల ద్వారా నేర్చుకోవడానికి ప్రోత్సహించవచ్చు. వివిధ ఆధారాలను చదవడానికి విద్యార్థులకు ప్రేరణ కలిగించవచ్చు. సాంకేతికత

ఆధారంగా ఆ సబ్జెక్టులోని ఇటీవలి పరిణామాలను తెలుసుకోవడానికి సహాయం చేయవచ్చు. పాఠ్యాంశాలను వివరించేటప్పుడు ఆయా భావనలపై స్పష్టత కలగజేయడంలో కొన్ని ఇబ్బందులు ఎదురవవచ్చు. ఆసందర్భాలలో విద్యార్థుల మాతృభాషలో బోధించడం ద్వారా ఈ సమస్యను అధిగమించవచ్చు. అవగాహనను, స్పష్టతను పెంచడానికి వైవిధ్యమైన బోధనాభ్యసన సామగ్రిని ఉపయోగించవచ్చు. ద్విభాషా, బహుభాషా పద్ధతిని కూడ వాడవచ్చు. (Bilingual, Multilingual)

**అభ్యసన లక్ష్యాలు**

- సాంఘిక శాస్త్రాన్ని అవగాహన చేసుకోవడంలో నిరంతరత, మార్పు యొక్క ప్రాముఖ్యతను అభినందిస్తారు.
- సహజ, సామాజిక పరిసరాలను సమ్మిళితం చేసి అధ్యయనం చేయవలసిన అవసరాన్ని గుర్తిస్తారు.
- భారత రాజ్యాంగంలో పొందుపరచిన న్యాయం, స్వేచ్ఛ, సమానత్వం, సౌభ్రాతృత్వం, జాతీయ సమైక్యత, సమగ్రత, సామ్యవాద, లౌకిక, ప్రజాస్వామ్య సమాజాన్ని నిర్మించవలసిన ఆవశ్యకతను అభినందిస్తారు.
- వివిధ సంఘటనల, జీవ, సామాజిక ప్రక్రియల, వివిధ సామాజిక వర్గాలపై వాటి ప్రభావాల కార్యకారణ సంబంధాలను వర్గీకరించి, పోలుస్తారు.
- భిన్నత్వంలో ఏకత్వం, ప్రజాస్వామ్యం, అభివృద్ధి, మన సంస్కృతిని కళలను సుసంపన్నం చేసే విభిన్న కారకాలు, శక్తులు మొదలైన భావనలను వివరించగలుగుతారు.
- సహజ, సామాజిక దృగ్విషయాలను అర్థం చేసుకోవడానికి బహుళత్వంతో కూడిన బోధనాపద్ధతుల అవసరాన్ని చర్చిస్తారు.
- వైవిధ్యం, లింగ భేదాలు, ప్రత్యేక అవసరాలు గల పిల్లలు, సమాజంలో వెనుకబడిన వర్గాలపై అవగాహనని, సున్నితత్వాన్ని ఏర్పరచగలుగుతారు.

## సాంఘికశాస్త్ర సంక్షిప్త పరిచయము

ప్రాథమికోన్నత దశలో సాంఘిక శాస్త్రంలో భూగోళం, చరిత్ర, పౌరశాస్త్రం, అర్థశాస్త్రం భాగాలుగా ఉంటాయి.

## భూగోళం

విభిన్న ప్రాంతాలు, దేశాలు ఒకదానిపై ఒకటి ఆధారపడి ఉంటాయి అనే భావాన్ని పెంపొందించడానికి భూగోళం విభాగం ప్రయత్నిస్తుంది. ప్రాథమికోన్నత దశలో మానవునికి, విభిన్న జీవజాతులకు నివాస స్థానంగా 'భూమిని' విద్యార్థులకు పరిచయం చేయడం జరిగింది. ప్రపంచ అధ్యయనం సందర్భంలో వాళ్ళ ప్రాంతాన్ని, రాష్ట్రాన్ని, దేశాన్ని అధ్యయనం చేయడం ప్రారంభించారు. సమకాలీన అంశాలైన ప్రపంచవ్యాప్తంగా

ఆర్థిక వనరుల పంపిణీ, లైంగిక సమానత, వెనుకబడిన వర్గాలు, పర్యావరణం మొదలైనవి చర్చించబడ్డాయి. ప్రస్తుతం కొనసాగుతున్న ప్రపంచీకరణ ప్రక్రియ గురించి కూడ పరిచయం చేయడం జరుగుతున్నది.

## చరిత్ర

ప్రాథమికోన్నత దశలో సాంఘిక శాస్త్రంలో చరిత్ర ఒక విభాగం. ఈ దశలో పూర్వచారిత్రక కాలం నుండి ఆధునిక కాలం వరకు ప్రవేశపెట్టబడింది. 6వ తరగతి చరిత్ర పాఠ్యపుస్తకంలో వేటాడే, ఆహార సేకరణ జరిగే దశనుండి మహాసామ్రాజ్యాల నిర్మాణం వరకు ఉండే కాలాన్ని చేర్చడం జరిగింది. ఆ కాలంలోని సంస్కృతి, వారసత్వం, ప్రజల జీవనాలను కూడ చర్చించడం జరిగింది. 7వ తరగతిలో మధ్యయుగాల వాటి అంశాలను చేర్చడం జరిగింది. 8వ తరగతిలో తూర్పుఇండియా వర్తక సంఘం స్థాపించిన దగ్గర నుండి స్వాతంత్ర్యానంతర భారతదేశం వరకు గల కాలంలో సాంఘిక, ఆర్థిక, సాంస్కృతిక ప్రక్రియలు చేర్చడం జరిగింది. సంబంధిత ఆధారాలతో ప్రతికాలంలో జరిగిన అభివృద్ధిని గురించి అవగాహనను కలిగించడమే దీని ఉద్దేశ్యం. పటాలు (maps) టైమ్‌లైన్‌లు (time lines) కేస్‌స్టడీలు మొదలగు బోధనోపకరణములను విద్యార్థులకు ప్రవేశ పెట్టడం జరిగింది. దీనివల్ల వారు కూడ నేర్చుకున్న అంశాలను ఇదే పద్ధతిలో ఇతరులకు వివరించ గలుగుతారు.

## సాంఘిక, రాజకీయ జీవనం (Social and Political life)

ఈ విభాగంలో భారత ప్రజాస్వామ్యం, ఆర్థిక వ్యవస్థల పనితీరుపై అవగాహన కలిగించే భావనలు, పరిజ్ఞానం పై దృష్టి సారించడం జరిగినది. వివిధ సంస్థల వాస్తవ పనితీరు ఇందులో ముఖ్యాంశము అంటే తమకు అందుబాటులో నున్న సౌకర్యాలకు అనుగుణంగా నీరు, రోడ్లు, విద్యుత్తు, పారిశుధ్యం మొదలగు సౌకర్యాలు చేకూర్చడంలో ప్రభుత్వాల పాత్రను చర్చించడం. విభిన్న సామాజిక వర్గాలపై ప్రభావాన్ని చూపే రాజకీయ, ఆర్థిక సామాజిక అంశాల మధ్యగల సంబంధాలను తెలుసుకోవడం. విద్యార్థులు రాజ్యాంగ ఆదర్శాలను అలవరచుకోవడానికి ప్రజాస్వామ్యం, దాని విభిన్న సంస్థల పనితీరును తెలుసుకోవడానికి ప్రోత్సహించడం.

## వివిధ సాంఘిక శాస్త్ర విభాగాలలోని తరగతివారీ అభ్యసన ఫలితాలు - ఒక అవలోకనం

సాంఘిక శాస్త్రంలో ప్రాథమికోన్నత దశ పూర్తయ్యే నాటికి వారి ద్వారా ఆశించిన అంశాలకు సంబంధించిన జ్ఞానం, నైపుణ్యాలు, వైఖరులను సముపార్జిస్తారు. వారు ఈ విధంగా సాధించినవే అభ్యసన ఫలితాలు. ఇవి క్రింద ఇవ్వబడ్డాయి.

- విభిన్న కాలాలలో, సమయాలలో వారి రాజకీయ, సామాజిక, ఆర్థిక స్థితిగతులను ప్రభావితం చేసే అంశాలను గుర్తించుట.
- మానవులకు, ఇతర జీవరాశులకు నివాసస్థానమైన భూమిని గురించి అవగాహన చేసుకోగలుగుట
- తాను నివసిస్తున్న ప్రదేశాన్ని గురించి తెలుసుకోవడం, ఇతర ప్రదేశాలపై ఎలా ఆధారపడ్డామో తెలుసుకోవడం (ప్రాంతీయం నుండి ప్రపంచ స్థాయి వరకు).

- విభిన్న ప్రదేశాలలో విస్తరించిన వనరులు, వాటిని పొదుపు చేయవలసిన అవసరం గురించిన అవగాహన.
- భారతదేశ చరిత్రలో విభిన్న కాలాలలో జరిగిన పరిణామాలపై అవగాహన
- చరిత్రను వ్రాయడానికి చరిత్ర కారులు ఉపయోగించే విభిన్న చారిత్రక ఆధారాలు, వనరులు.
- వివిధ ప్రదేశాల అభివృద్ధిలోగల తేడాలకు గల కారణాలను తెలుసుకోవడం.
- రాజ్యాంగ విలువలను అలవరచుకోవడం, నిత్యజీవితంలో వాటి ప్రాముఖ్యతను తెలుసుకోవడం.
- భారత ప్రజాస్వామ్యం సంబంధిత సంస్థల పనితీరు విభిన్న స్థాయిలలో ఎలా ఉందో తెలుసుకోవడం. ఉదా : స్థానిక, రాష్ట్ర, జాతీయ స్థాయిలలో.
- కుటుంబం, మార్కెట్, ప్రభుత్వం మొదలగు సంస్థల సామాజిక-ఆర్థిక పాత్రను పరిచయం చేయుట
- రాజకీయ, సాంఘిక, సాంస్కృతిక, పర్యావరణ వికాసానికి సమాజంలోని వివిధ వర్గాల ప్రజల సహకారం.
- విద్యార్థులు సమాజంలోని వివిధ సన్నివేశాలపైన ప్రకృతి వైపరీత్యాలు, వ్యవసాయం, వివిధ జీవనోపాధులు, చారిత్రక, భౌగోళిక, ఆర్థిక, రాజకీయ కోణాలలో విశ్లేషిస్తారు. వాటి పరిష్కారానికి తమ పరిధిలో ప్రయత్నిస్తారు.

## అభ్యసన ఫలితాలను సాధించడానికి బోధనా పద్ధతులు - సంక్షిప్తంగా - తరగతివారీగా

క్రింద కొన్ని బోధనాభ్యసన ప్రక్రియలు ఇవ్వబడ్డాయి. వీటి ఆధారంగా బోధనా ప్రణాళికలు తయారు చేసుకోవచ్చు. ఇందులో విభిన్న సన్నివేశాలలో ఉపయోగించదగిన, వైయుక్తిక, జంటల, సమూహాల కృత్యాలు ఇవ్వబడ్డాయి.

| తరగతి | సూచించబడిన అభ్యసన ప్రక్రియలు | అభ్యసన ఫలితాలు |
|---|---|---|
| 6 | • బోధనాలను వివరించడానికి చిత్రాలు, నమూనాలు, పటాలు దృశ్యశ్రవణ సామగ్రి ఉపయోగిస్తారు.<br>• ఖగోళాంశాలను తెలుసుకోవడానికి నక్షత్రాలు, గ్రహాలు, ఉపగ్రహాలు (చంద్రుడు), గ్రహణాలు తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు, పెద్దల సహాయంతో పరిశీలిస్తారు.<br>• ప్రాచీన భారతదేశ చరిత్రను వ్రాయడానికి, వివరించడానికి చరిత్ర కారులు ఉపయోగించిన చారిత్రక ఆధారాలు బొమ్మలు, చిత్రపటాలను చదవడం, వివరించటం, చర్చించడం చేస్తారు. | • అక్షాంశ, రేఖాంశాలను గుర్తిస్తారు ఉదా : ధృవాలు, భూమధ్యరేఖ, కర్కటమకరరేఖలు, భారతదేశంలోని రాష్ట్రాలు, పొరుగు దేశాలను ప్రపంచ పటంలోను, గ్లోబుమీద గుర్తిస్తారు.<br>• సాంప్రదాయ సంకేతాల సహాయంతో కొలత (scale), దిశ, లక్షణాలను (features) చూపుతూ తన సమీప పరిసరాల గురించిన పటం గీస్తారు.<br>• విభిన్న చారిత్రక ఆధారాలను గుర్తించి (పురావస్తు, సాహిత్య మొ॥నవి) వాటి ఆధారంగా చరిత్ర పునర్నిర్మాణం చేయడాన్ని వివరిస్తారు. |

| | | |
|---|---|---|
| | • పట కృత్యాలు నిర్వహిస్తారు : ముఖ్యమైన ప్రదేశాలను గుర్తించడం, చారిత్రక పూర్వ దశలోని ప్రదేశాలు, హరప్పా నాగరికత, జనపదాలు, మహాజన పదాలు, సామ్రాజ్యాలు, బుద్ధుడు, మహావీరుని జీవితాలకు సంబంధించిన స్థలాలు, భారతదేశ సాంస్కృతిక ప్రభావం ఉన్న ఇతరదేశాలు.<br>• వైవిధ్యం, వివక్ష, ప్రభుత్వం, జీవనాధారం మొదలగు భావనల చర్చలో పాల్గొంటారు.<br>• పాఠశాలలో, కుటుంబంలో, సమాజంలో సరియైన గౌరవం పొందలేని వారిని గుర్తిస్తారు. | • భారతదేశ ఔట్‌లైన్ (out line) పటంలో చారిత్రక ప్రదేశాలను గుర్తిస్తారు.<br>• విభిన్న రకాలైన వివక్ష గురించి, వాటి స్వభావం మూలాలను తెలుసుకుంటారు. వాటిని నివారించడంలో తనపాత్రను గుర్తించి, తగు కృషిచేస్తాడు.<br>• అనేక రూపాలలోని సమానత అసమానతలను గుర్తిస్తారు. వాటిని రూపుమాపడానికి తాను ఒక సాధనమని గుర్తిస్తాడు. సమ సమాజ స్థాపన లక్ష్యంగా కృషి చేస్తాడు. |
| 7 | • గ్లోబ్, పటాల ఆధారంగా చారిత్రక ప్రదేశాలు రాజ్యాలు, శీతోష్ణ మండలాలను గుర్తించుట.<br>• చిత్రాలను, నమూనాలను, వీడియోలు, దృశ్య శ్రవణ సామగ్రిని ఉపయోగించి భూ అంతర్భాగము గురించి, వివిధ భూ స్వరూపాలను గురించి మహాసముద్రాలలో నీటి చలనాలు మొ॥వాటిని గురించి అర్థం చేసుకుంటారు.<br>• తన పుస్తకంలోను, సమీప పరిసరాలలోను ఉన్న ఆధారాలను గుర్తిస్తారు. ఉదా : పురాతన గ్రంథాల /చిత్రాల/చారిత్రక కట్టడాల/చలనచిత్రాలు/ జీవితాల ఆధారంగా ఆయా సన్నివేశాల వివరణ.<br>• వివిధ నూతన రాజవంశాల ఆవిర్భావము, ఆయా కాలాలలో జరిగిన అభివృద్ధి గురించి తెలుసుకోవడానికి కాలక్రమ పట్టికను తయారు చేయుట.<br>• గ్రామీణ, పట్టణ ప్రాంతాలలోని స్త్రీల, బాలికల స్థితిగతుల గురించిన వర్ణనాత్మక, విమర్శనాత్మక రచనల ద్వారా తన భావాలను వ్యక్తపరుస్తారు.<br>• మెరుగైన సమాజంకోసం కృషి చేసిన స్త్రీల గురించి మౌఖికంగా, వ్రాత పూర్వకంగా వివరించగలుగుతారు. | • పరిసరాలకు సంబంధించిన విభిన్న అంశాలను, వాటి మధ్యగల పరస్పర సంబంధాలను వర్ణిస్తారు.<br>• తన పరిసరాలలోని కాలుష్య కారకాలను విశ్లేషిస్తారు. వాటి నివారణామార్గాల సూచీ తయారు చేస్తారు.<br>• చరిత్రలో వివిధ కాలాలను అధ్యయనం చేయడానికి గల ఆధారాలకు ఉదాహరణలు ఇస్తారు.<br>• మధ్యయుగాలలో ఒక ప్రదేశంలో జరిగిన, చారిత్రక పరిణామాలకు ఇంకోప్రదేశంలో జరిగిన వాటికి మధ్య సంబంధాలు గుర్తిస్తారు, విశ్లేషిస్తాడు.<br>• భారతదేశంలోని విభిన్న ప్రాంతాలలో, వివిధ రంగాలలో స్త్రీలు సాధించిన విజయాలను గుర్తిస్తారు.<br>• విభిన్న రంగాలలో స్త్రీలు చేసిన కృషిని తగిన ఉదాహరణలతో వివరిస్తారు. |

| | | |
|---|---|---|
| 8 | • తన సమీప/జిల్లా/రాష్ట్రంలోని రైతులతో సంప్రదించడం ద్వారా విభిన్న వ్యవసాయ పద్ధతుల గురించి తెలుసుకుంటాడు.<br>• చిత్రాలు, వార్తా పత్రికలలోని కత్తిరింపులు/వీడియోలనుప యోగించి ప్రకృతి వనరుల లభ్యత, వాటి సంరక్షణ, ఇతర రాష్ట్రాల/దేశాలలోని వివిధ వ్యవసాయ పద్ధతుల గురించి తెలుసుకుంటారు.<br>• 'బ్రిటీష్ తూర్పుఇండియా వర్తక సంఘం భారతీయ పాలకుల మధ్యతగాదాలు కల్పించి, వాటిలో ఎందుకు కల్పించుకోవాలని అనుకొన్నది?' మొదలగు అంశాలు, సంఘటనలపై ప్రశ్నలు లేవనెత్తాలి.<br>• ముఖ్యంగా వలస పాలన, భారత జాతీయోద్యమంలో సంబంధం ఉన్న ప్రదేశాలను సందర్శించుట<br>• ప్రాథమిక సమాచార నివేదిక (First Information reports లోని) పాఠంలోని అంశాలను పరిశీలించుట.<br>• వివిధ న్యాయస్థానాలు తీర్పుల నివ్వడంలో న్యాయమూర్తుల పాత్రగురించిన విమర్శనాత్మకంగా, వర్ణనాత్మకంగా తమ భావాలను వ్యక్తీకరించుట. | • అడవులు తగలబడడం, కొండ చర్యలు విరిగి పడడం, పారిశ్రామిక విపత్తులకు గల కారణాలను వివరించి, వాటి నివారణా మార్గాలను తెలుపుట.<br>• ప్రపంచ పటంలో బొగ్గు, ముడి చమురు మొదలగు ముఖ్య ఖనిజాల పంపిణీని/గుర్తించుట (distribution) విస్తరణ.<br>• బ్రిటిష్ తూర్పు ఇండియా వర్తక సంఘం ఒక బలమైన శక్తిగా ఎలా ఎదిగిందో వివరిస్తారు.<br>• బ్రిటీష్‌వారు అనుసరించిన వ్యవసాయ విధా నాలు – ఆ కాలంలో సంభవించిన నీలిమందు ఉద్యమం వంటి ఉద్యమాలకు గల సంబంధాలను వివరించడం.<br>• చట్టం తయారు చేసే ప్రక్రియను వివరించును (RTE Act) మొదలగునవి.<br>• భారత న్యాయవ్యవస్థ పనితీరును, కొన్ని చారిత్రాత్మక తీర్పుల ఆధారంగా వివరించును. |

## సాంఘిక శాస్త్ర బోధనకు సంబంధించిన కొన్ని ఉదాహరణలు

**ఇతివృత్తము :** గ్లోబు : అక్షాంశాలు, రేఖాంశాలు

## విషయం

ఈ మాడ్యూలు 6 వ తరగతిలో చర్చించబడిన శీర్షికకు సంబంధించిన అభ్యసన ఫలితాలపై ఆధారపడినది. పరస్పర చర్చ, భాగస్వామ్యం, విద్యార్థి కేంద్రిత పద్ధతుల ద్వారా అక్షాంశ, రేఖాంశాల భావనను ఎలా బోధించవచ్చు వివరిస్తుంది. ఈ మాడ్యూల్ మొత్తంలో కూడ నిరంతర అంతర్నిహిత మూల్యాంకనా పద్ధతి అనుసరించబడింది.

**అభ్యసన లక్ష్యాలు :**

**విద్యార్థులు క్రింది అంశాలను గుర్తించగలుగుతారు**

- అక్షాంశాలు
- రేఖాంశాలు

- అక్షాంశాలు, రేఖాంశాలు మధ్యగల తేడా
- ఉత్తర ధృవము, దక్షిణ ధృవము
- భూమధ్యరేఖ
- కర్కట రేఖ
- మకర రేఖ
- ప్రధాన మధ్యాహ్న రేఖ ('0' డిగ్రీల రేఖాంశము)
- అక్షాంశ, రేఖాంశాల ఆధారంగా గ్లోబులు స్థలాలను గుర్తించుట.
- అక్షాంశ, రేఖాంశాల ఆధారంగా అట్లాసులో స్థలాలను గుర్తించాలి.

## సబ్జెక్టు విభాగంలో తరగతివారీ అభ్యసన ఫలితాలు

**(Class specific learning cut comes in the subject area)**

గ్లోబు అనేది భూమియొక్క వాస్తవ నమూనా... గ్లోబులోని అక్షాంశ, రేఖాంశాల ఆధారంగా భూమిమీద ఏ ప్రదేశాన్నైనా గుర్తించవచ్చు. భూమిమీద వివిధ ప్రాంతాలను గుర్తించగల స్థలనైపుణ్యాన్ని (spatial skills) పెంచవలసిన అవసరం ఉన్నది.

## అభ్యసన ఫలితాలను సాధించడానికి బోధనాపద్ధతులు - సంక్షిప్తంగా

**(A brief on the pedagogies for Achieving the learning out comes)**



చిత్రం 1.1
గ్లోబును తరగతి గదిలో పరిశీలిస్తున్నారు

గ్లోబుపైగాని, ప్రపంచ పటంలోగాని అక్షాంశ రేఖాంశాలను గుర్తించడానికి అనేక బోధనా పద్ధతులను అనుసరించవచ్చు. తరచుగా గ్లోబును, పటాన్ని ఉపయోగించడానికి విద్యార్థులకు అవకాశాలు ఇవ్వాలి. విద్యార్థులకు తాకగలిగే గ్లోబు, పటములు, అక్షాంశ, రేఖాంశాల రేఖాచిత్రంతోపాటు 3D అక్షాంశ రేఖాంశ నమూనా, నల్లబల్లపై గీసిన రేఖా చిత్రాలను ఉపయోగించి తరగతి బోధన చేయవచ్చు. ఉపాధ్యాయులు విద్యార్థులకు ఈ భావనలను స్థానిక భాషలో వివరించే ప్రయత్నం చేయాలి. ఉపాధ్యాయులు విద్యార్థులను అంచనా వేయడం అనేది వారు సరియైన విధంగా ప్రశ్నించడం, నేర్చుకున్న దానిని ఇతర భావనలకు అన్వయించడం, నేర్చుకోవాలనే తపన, బోధనాభ్యసన ప్రక్రియలో చురుకైన భాగస్వామ్యం, సమస్యా పరిష్కార నైపుణ్యాల ఆధారంగా జరగాలి.

ఉపాధ్యాయులు 'భూమి' బొమ్మను చూపించడం ద్వారా పాఠాన్ని ప్రారంభించవచ్చు. అంతరిక్షం నుండి తీసిన 'భూమి' చిత్రాన్ని పుస్తకంలో చూశారా? టి.వి.లో భూమి బొమ్మ చూశారా? చిత్రంలో భూమి యొక్క ఆకారం, రంగు ఎలా ఉన్నాయో, అడగండి.

విద్యార్థుల పరిశీలనలను నమోదు చేయండి.

ఇప్పుడు భూమికి నమూనా అయిన గ్లోబును పరిచయం చేయండి. విద్యార్థులను జట్టుగా విభజించండి. ప్రతి జట్టులోను విభిన్న స్థాయిలు నేపథ్యాలు గల విద్యార్థులు ఉండేలా చూడండి. ప్రతి జట్టు గ్లోబును తాకి, అనుభూతి చెందేలా చూడండి. గ్లోబులోని విభిన్న స్థలాలను, గీతలను, రంగులను ప్రత్యక్షంగా వారిచేతులతో తాకమనండి. విద్యార్థులను వారి అనుభవాలను తమతోటి వారితో పంచుకోమనండి.

క్విజ్ – ఉపాధ్యాయులను ఒక కార్డుల సెట్‌ను తయారు చేయమనండి. ప్రతి కార్డుమీద భారతదేశంలోగాని / ప్రపంచంలోగాని ఉన్న ఒక ప్రదేశం పేరు రాయమనండి. ప్రతి పిల్లవాడు లక్కీ డ్రా ద్వారా ఒక కార్డు తీసుకుంటాడు. అందులో ఉన్న ప్రదేశాన్ని గ్లోబుపైగాని, ప్రపంచ పటంలో గాని చూపుతాడు.

వారి పరిశీలనలను ఒక కాగితంపై వ్రాయండి.

ఈ క్రింది వాని ఆధారంగా విద్యార్థులను అంచనా వేయండి.

- గ్లోబుపై చూపిన ముఖ్య అంశాలను గుర్తించడానికి విద్యార్థి చేసిన ప్రయత్నాన్ని బట్టి.
- పరస్పర సహకారం, సహానుభూతి, సమాచారము పంచుకున్న తీరును బట్టి.

ఉత్తర ధృవం



దక్షిణ ధృవం



తాకగలిగే గ్లోబు

చిత్రం 1.2 గ్లోబు

- ప్రత్యేక అవసరాలున్న విద్యార్థులు కల సమ్మిళిత / సహిత తరగతి గదిలో (inclusive classroom) భూమి ఆకారాన్ని, అక్షాంశ, రేఖాంశాలను అర్థం చేసుకునేలా తాకగలిగే గ్లోబును, (Tactile) అలాంటి ఇతర సామగ్రిని సమకూర్చాలి.

## పిల్లలు వారిలో వారు చర్చిస్తారు.

- గ్లోబు అనేది భూమికి నమూనా అయితే, ఆ భూమి మీద మనం ఎక్కడ ఉన్నాం? (చాల మంది పిల్లలు మనం గ్లోబులోపల ఉన్నామని చెప్పవచ్చు. కొంతమంది మనం భూమి ఉపరితలం పై ఉన్నామని చెప్పవచ్చు)
- భూమి అనేది గ్లోబులాగే ఏదైనా స్టాండుకు తగిలించబడి రెండు వైపులా తిరుగుతూ ఉంటుందా?
- గ్లోబులో ఎక్కువ భాగం నీలం రంగులో ఉంది?

ఇక్కడ ఉపాధ్యాయుడు వాళ్ళ ప్రశ్నలకు సమాధానం చెబుతూ సహకరించాలి

మనం భూమి ఉపరితలం పై లేము. భూమిలోపల లేము అని ఉపాధ్యాయుడు స్పష్టంగా చెప్పాలి. రెండు బిందువులను గమనించండి. ఒకటి ఉత్తరపు కొనను, రెండవది దక్షిణపు కొనను (అడుగున). గ్లోబు మధ్యలో (పైన) వంచబడిన చువ్వ బిగించబడింది. అలావంగి ఉండడాన్నే దాని అక్షం అంటారు. దాని అక్షం యొక్క చివరికొనలను ఉత్తర ధృవము, దక్షిణ ధృవము అంటారు. కాని అసలైన భూమికి మధ్యలో చువ్వఏమీ ఉండదు. అది దాని అక్షం పైనే తిరుగుతుంది. అది ఊహారేఖ. గ్లోబు కూడా స్థిరమైనది, చలించనిది ఏమీ కాదు. గ్లోబు ఒక బొంగరపు కొన లేదా కుమ్మరి చక్రం ఎలా తిరుగుతుందో అదే విధంగా తిరుగుతుంది. ఈ విధంగా గ్లోబును రెండు వైపులా తిప్పవచ్చు. అంటే తూర్పునుండి పడమరకు, పడమర నుండి తూర్పుకు. కాని భూమి పడమర నుండి తూర్పుకు మాత్రమే తిరుగుతుంది. గ్లోబు గ్లోబుమీద భూమిని, నీటిని చూపించడానికి వేరువేరు  రంగులు ఉపయోగించినట్లు గమనించండి.

'మనం భూమి మీద ఎక్కడ నివసిస్తున్నాము' లాంటి ప్రశ్నలు అడగడం ద్వారా అభ్యసనాన్ని సౌలభ్య పరచండి.

పిల్లలు తమలో తాము చర్చించుకుంటారు.

- గ్లోబు మీద మన దేశం ఎక్కడ ఉన్నది?
- గ్లోబు మీద ఎందుకు చాల నిలువుగీతలు, అడ్డగీతలు ఉన్నాయి?
- ఇలాంటి అడ్డ, నిలువు గీతలు నేలమీద కూడ ఉన్నాయా?
- గ్లోబుమీద దిక్కులు తెలుసుకోవడం ఎలా?
- అక్షాంశాలు, రేఖాంశాలు గ్లోబుపై ఎందుకు గీయబడినవి?
- రేఖాంశాలు కంటె అక్షాంశాలు ఎక్కువ ఉన్నాయి. ఎందుకు?

ఉపాధ్యాయుడు గ్లోబు గురించి అన్వేషించడానికి కావలసిన సామగ్రిని, అవకాశాలను అందజేస్తాడు. దారము, టేపు లేక ఏదైనా అందుబాటులోనున్న సామగ్రిని గ్లోబుపై నున్న గీతలను కొలవడానికి విద్యార్థులకు అందిస్తాడు.

భూమిలాంటి ఒక పెద్ద గోళంలో ఒక చిన్నబిందువు ఎక్కడ ఉందో వివరించడం చాలా కష్టం. వాటి బిందువులను గుర్తించడానికి కొన్ని నిర్ధారణా బిందువులు (points of reference) అవసరం. ఉత్తర, దక్షిణ ధృవాలు నిర్దిష్ట బిందువులు. అక్షాంశ, రేఖాంశాలు ఊహారేఖలు. వాటిని గ్లోబులపైన, పటాలపైన మాత్రమే గీస్తారు. నిజంగా భూమిపైన ఉండవు.

**అక్షాంశాలు**

ఇప్పుడు నీ వేళ్ళను ఉత్తర, దక్షిణధృవాలను కలిపే ఏదైనా ఒకరేఖపైన ఉత్తర ధృవం నుండి దక్షిణధృవం వరకు కదపండి. మీ వేళ్ళు మధ్యభాగానికి వచ్చిన తరువాత గ్లోబు మధ్యభాగాన్ని చుట్టి వస్తున్న ఒక సమాంతర రేఖ కనిపిస్తుంది. ఈ రేఖను భూమధ్యరేఖ అంటారు. భూమధ్యరేఖ భూమిని ఉత్తరార్థ గోళం, దక్షిణార్థగోళం అనే రెండు సమాన అర్థ భాగాలు విభజిస్తుంది. భూమధ్యరేఖనే '0' డిగ్రీల అక్షాంశం అని కూడ అంటారు. గ్లోబుపై కల ఇతర అక్షాంశ రేఖలను గుర్తించారా? ఈ రేఖలు మీరు భూమధ్యరేఖకు ఎంత

దూరంలో ఉన్నారో తెలియజేస్తాయి. ఈ అక్షాంశాలు భూమధ్యరేఖకు ఎంత దూరంలో ఉన్నదో తెలియజేస్తాయి. ఈ అక్షాంశాలు భూమధ్యరేఖనుండి ఉత్తర దక్షిణాలు వెళుతున్నప్పుడు వాని పొడవులో ఏదైనా తేడా కనిపించిందా? విద్యార్థులు గ్లోబును జాగ్రత్తగా పరిశీలించి తమ అభిప్రాయాలను వ్యక్తపరుస్తారు. అక్షాంశాలలోని అన్ని రేఖలు భూమధ్యరేఖ కంటె చిన్నవిగా ఉంటాయి. ధృవాలు దగ్గర $90^0$ ఉత్తరము, $90^0$ దక్షిణాన్ని ఒక బిందువుతోనే గుర్తిస్తారు. అక్షాంశ రేఖలన్నీ భూమధ్య రేఖకు సమాంతరంగా ఉంటాయి. అందువల్ల అవి ఒక దానిని ఒకటి తాకవు. అక్షాంశ రేఖలన్నీ భూమధ్య రేఖకు సమాంతరంగా ఉంటాయి. కనుక వాటిని సమాంతర రేఖలు అని పిలుస్తారు. భూమధ్యరేఖకు ఉత్తరంగాను, దక్షిణంగాను చుక్కలతో గీయబడిన అక్షాంశాలను గమనించారా? ఈ చుక్కల ద్వారా గీయబడిన రేఖల డిగ్రీలను చదవండి. 23.5 డిగ్రీల ఉత్తర అక్షాంశాన్ని కర్కటరేఖ అని, 23.5 డిగ్రీల దక్షిణ అక్షాంశాన్ని మకర రేఖ అని మీరు గమనిస్తారు. విద్యార్థులు కర్కట రేఖ, మకర రేఖలపై తమ వేళ్లను కదుపుతారు. ఈ రేఖలు పోయే ప్రదేశాలలో ఉన్న దేశాలపేర్లు వ్రాయమని ఉపాధ్యాయుడు విద్యార్థులను ప్రోత్సహిస్తాడు.

**కృత్యము : 2**

1. భూమధ్యరేఖకు ఉత్తరంగాను, దక్షిణంగాను ఉన్న ప్రదేశాలపేర్లు వ్రాయండి.
2. అట్లాసు నుండి, అక్షాంశాలను ఉపయోగిస్తూ ప్రదేశాలను కనుక్కోండి.

**రేఖాంశాలు**

ఉపాధ్యాయుడు ఉత్తర–దక్షిణాలుగా గీయబడిన రేఖలను పరిశీలించమని విద్యార్థులను ప్రోత్సహిస్తాడు. ఈ రేఖలు ఈ రెండు ధృవాల వద్ద కలుస్తాయి. ఉత్తర దక్షిణ ధృవాలను కలుపుతూ గీయబడిన ఈ రేఖలనే రేఖాంశాలు అంటారు.

దారం సహాయంతో రేఖాంశము యొక్క పొడవును కొలవండి. అక్షాంశము, రేఖాంశాల పొడవును పోల్చండి. ఏది పెద్దది.



చిత్రము : 2 గ్లోబుమీద నున్న డిగ్రీలో స్థలాల గుర్తింపు – నల్లబల్లపై 2D

అక్షాంశాలలా కాకుండా రేఖాంశాలు పొడవులన్నీ సమానం. రేఖాంశ రేఖ పొడవును మధ్యాహ్నరేఖ (మెరిడియన్) అంటారు. ఈ మధ్యాహ్న రేఖ '0' డిగ్రీల మధ్యాహ్న రేఖ నుండి (మెరిడియన్) తూర్పు పడమరలుగా ఎంతదూరంలో ఉందో తెలుసుకోవచ్చు. ఈ '0' డిగ్రీల రేఖాంశాన్నే ప్రధాన మధ్యాహ్న రేఖ (prime meridian) అంటారు. ఈ మధ్యాహ్న రేఖాంశాలు ప్రధాన మధ్యాహ్న రేఖనుండి తూర్పు పడమరలుగా 180 డిగ్రీల వరకు ఉండి 360 డిగ్రీలను పూర్తిచేస్తాయి. ఈ మధ్యాహ్న రేఖల విలువను ప్రధాన మధ్యాహ్న రేఖ ('0' డిగ్రీల రేఖాంశం) ఆధారంగా లెక్కిస్తారు. ఈ '0' డిగ్రీల రేఖాంశం ఇంగ్లండ్ దేశంలోని గ్రీన్‌విచ్ అనే ప్రదేశం గుండాపోతుంది. 360 రేఖాంశాలు ఉన్నాయి.

## కృత్యం : 3 సవాలును స్వీకరించండి

1. గ్లోబుపైన ఉన్న ప్రధాన మధ్యాహ్న రేఖను గుర్తించండి. ఈ గీతపై నున్న ఏదైనా ఒక ప్రదేశం పేరు చెప్పండి.

2. $180^0$ రేఖాంశం పైనున్న ఒక ప్రదేశం పేరు చెప్పండి.

గ్లోబుపైనున్న దేశాలు మొదలైన స్థలాలను ఎలా గుర్తించాలి అని అడగవచ్చు. గ్లోబుపై గాని, మరేదైనా చదరంగా ఉండే ప్రదేశంలో గాని ఒక ప్రదేశాన్ని గుర్తించడానికి అతి సరళమైన పద్ధతి గ్రిడ్ (grid). గ్లోబుపైన అక్షాంశాలు రేఖాంశాలు సమకోణాలలో ఖండించుకొంటూ గ్రిడ్ (grid) లను ఏర్పరుస్తాయి. స్కూల్ భువన్ ను ఉపయోగించండి. NCERT geoportal ద్వారా ఉపగ్రహ imagery పైన స్థలాలను గుర్తించండి.

## కృత్యం : 4 – గ్లోబుపైన ఈ క్రింది ప్రదేశాలను గాని వాటికి దగ్గరగా నున్న ప్రదేశాలను గాని గుర్తించండి




30 డిగ్రీల ఉత్తర అక్షాంశం, $90^0$ పశ్చిమ రేఖాంశము

60 డిగ్రీల ఉత్తర అక్షాంశము 15 డిగ్రీల తూర్పు రేఖాంశము

Peer review కొరకు ఈ క్రింది కృత్యాన్ని ఉపయోగించవచ్చు.

భారతదేశ పటం, మూలం : భూమి – మన నివాస స్థానము, 6 వ తరగతి 49వ పేజీ ISRO ద్వారా రూపొందించబడిన మొబైల్ Application భువన్ ను ఉపయోగించి ఉపాధ్యాయుడు neighbourhood map ను చూపించవచ్చు.

అక్షాంశ, రేఖాంశాల ఆధారంగా రాష్ట్రాన్ని గుర్తించుట

15 డిగ్రీల ఉత్తర అక్షాంశము, 80 డిగ్రీల తూర్పు రేఖాంశము

24 డిగ్రీల ఉత్తర అక్షాంశము, 72 డిగ్రీల తూర్పు రేఖాంశము

విద్యార్థులు తమ పేపర్లను / పుస్తకాలను మార్చుకొని వాళ్ళలో వారే మూల్యాంకనం చేసుకోవచ్చు.

| | ర్యాంక్ |
|---|---|
| డిగ్రీలను చదవడం | 1. రేఖాంశాలు 2. అక్షాంశాలు 3. అక్షాంశ, రేఖాంశాలు |
| గ్లోబుపై అక్షాంశ, రేఖాంశాలను గుర్తించుట | 1. కర్కట రేఖ 2. కర్కట రేఖ, $80^0$ ఉత్తర అక్షాంశము<br>3. కర్కటరేఖ, $80^0$ ఉత్తర అక్షాంశము, కర్కటరేఖ పైనున్న రాష్ట్రము. |
| స్థలాన్ని గుర్తించుట | $15^0$ ఉత్తర అక్షాంశము, $80^0$ తూర్పు రేఖాంశము ...<br>$24^0$ ఉత్తర అక్షాంశము, $72^0$ తూర్పు రేఖాంశము ...<br>1, 2 లకు సరిగ్గా సమాధానం రాయండి. |

ఉపాధ్యాయుడు విద్యార్థులు అడిగిన ప్రశ్నలను నమోదు చేసి వారి ప్రగతిని పరీక్షించాలి.

## అంచనాకు కొన్ని నిర్ధారణలు

| అంచనా | సహాయం అవసరం | ఇంకా బాగా చేయగలడు | ఇతరులకు సహాయం చేయగలడు, సూచించగలడు |
|---|---|---|---|
| **గుర్తించడం** గ్లోబును గుర్తించగలడు అక్షాంశ, రేఖాంశ పదాల సంబంధం తెలుసుకోగలడు | పేర్లను గుర్తు తెచ్చుకోలేకపోతున్నాడు | సులభంగా పేర్లు గుర్తు తెచ్చుకోగలడు | పేరు గుర్తు తెచ్చుకో గలుగుతున్నాడు. గ్లోబు, అట్లాసుపై వాటిని గుర్తించి, వాటి సంబంధాన్ని చెబుతాడు. |
| అవగాహన అక్షాంశ, రేఖాంశాల ఉపయోగాన్ని వివరించగలడు | అక్షాంశ, రేఖాంశాల డిగ్రీలు చదవలేకపోతున్నాడు. | అక్షాంశ, రేఖాంశాలపై డిగ్రీలు చదవ గలుగుతున్నాడు. వాటి దిశలతో గల సంబంధాన్ని తెలుసుకోలేకపోతున్నాడు. | అక్షాంశ, రేఖాంశాలను దిశలను తెలుసుకోగలు గుతున్నాడు. ముఖ్యమైన అక్షాంశ, రేఖాంశాలు, మెరిడియన్లు మొదలగు నవి కూడ చెప్పగలడు |
| **వినియోగము (Application)** అక్షాంశ, రేఖాంశాల సహాయంతో ప్రదేశాలను గుర్తించగలడు | అక్షాంశ, రేఖాంశాల ఆధారంతో ప్రదేశాలు గుర్తించలేడు | కష్టం మీద అక్షాంశ, రేఖాంశాల ఆధారంగా ప్రదేశాలను గుర్తించగలుగుతున్నాడు. | చాల తేలికగా అక్షాంశ, రేఖాంశాల ఆధారంగా స్థలాలను గుర్తించగలుగు తున్నాడు. ముఖ్యమైన అక్షాంశ,రేఖాంశాలతోపాటు ఇతర ప్రదేశాలనుకూడ గుర్తించగలడు. |
| సహకారం, చురుకైన భాగస్వామ్యం, సహానుభూతి (జట్టులోని ఇతర సభ్యుల యెడ) | పాల్గొవడం లేదు | జట్టులోని కొద్దిమంది సభ్యులతోనే కలిసి మెలసి ఉంటున్నాడు. | వారితో చక్కగా పాల్గొ నడం, సంప్రదించడమే కాదు, ఇతరులకు సహా యం చేయడానికి కూడ చొరవచూపుతున్నాడు. |

## చరిత్ర

### ఇతివృత్తం : ఆధారాలు

### పరిచయం

సాంఘిక శాస్త్రంలోని విభాగాల గురించి తెలుసుకోవడానికి, లోతుగా అధ్యయనం చేయడానికి వనరులు

విస్తృతంగా అందుబాటులో ఉన్నాయి. ఈ ఆధారాలను ప్రాథమిక ఆధారాలు, ద్వితీయ ఆధారాలు (Secondary) అని వర్గీకరించవచ్చు. ప్రకృతితో వ్యక్తులు, సమాజంతో విభిన్న కాలాలలో మానవ సంబంధాలను లోతుగా అధ్యయనం చేయడానికి ఈ ఆధారాలు ఉపయోగపడతాయి. వనరులు ఎన్నో ఉన్నాయి. కాని మీరు అధ్యయనం చేస్తున్న శీర్షిక / ఇతివృత్తాన్ని లోతుగా సమగ్రంగా అధ్యయనం చేయడానికి అవసరమైన ఆధారాలను ఎంపిక చేసుకోవడం ముఖ్యం. ప్రతి ఆధారాన్ని విమర్శనాత్మకంగా పరిశోధించి నిర్ధారణకు రమ్మని చెప్పాలి. గతానికి సంబంధించిన వివిధ సంఘటనలను పరిశోధించడానికి, కార్యకారణ సంబంధాన్ని తెలుసుకోవడానికి సహకరించవచ్చు. వివిధ కాలాల, స్థలాల, సంస్థల, మధ్య సంబంధాలను, తెలుసుకో గలుగుతారు. విభిన్న సబ్జక్టుల మధ్యగల సంబంధాలు కూడ తెలుసుకోవచ్చు. నిరంతరత, మార్పు గురించి అవగాహన చేసుకోవడానికి కూడ ప్రోత్సహించాలి.




## ప్రధాన వనరులు

సాహిత్య, పురావస్తు, నాణేలు, శాసనాలు, ఉద్యమాలలో పాల్గొన్నవారి మౌఖిక వివరాలు, జానపద గీతాలు మొ॥నవి.

## ద్వితీయ ఆధారాలు

పాఠ్యపుస్తకాలు, ప్రధాన ఆధారాలపై వివిధ పత్రికలలో వ్రాయబడిన సమీక్షలు మొ॥నవి.

## అభ్యసన ప్రక్రియలు (Pedagogical Processes)

'ఆధారాలు' ఇతివృత్తాన్ని చర్చించేటప్పుడు వాటిని విద్యార్థుల జీవితాలతో అనుసంధానం చేసినపుడు బోధన భాగస్వామ్య యుతంగా ఆనందంగా, ప్రోత్సాహకరంగా ఉంటుంది. పిల్లలతో నిరంతరం సంప్రదిస్తూ ఉండాలి. సమూహాలలోను, జంటలలోను కృత్యాలు చేయడానికి ప్రోత్సహించాలి. విమర్శనాత్మకంగా చర్చించడానికి, వారి సొంత వివరణలు ఇవ్వడానికి, ప్రశ్నించడానికి, ఉన్న సమాచారానికి అదనంగా జోడించడానికి ప్రోత్సహించాలి. విద్యార్థులను సంగ్రహాలయాలకు (museum), పురావస్తు త్రవ్వకాల ప్రదేశాలకు (archaeological sites) తీసుకొని వెళ్ళాలి. వాళ్ళ కుటుంబంలోను, సమీపంలోను, సమాజంలోను ఉన్న విశేషజ్ఞులతో ఇంటర్వ్యూ చేయించాలి. ముఖ్యంగా భారత స్వాతంత్ర్య ఉద్యమం, దేశ విభజన నాటి పరిస్థితులను తెలుసుకోవడానికి ఉపయోగపడుతుంది. ఈ కృత్యాలు చేసేటప్పుడు ప్రత్యేక అవసరాలుగల పిల్లలకు కూడ కృత్యాలు నిర్వహించాలి. స్పృశించ గలిగే పటాలు, బొమ్మలు, మాట్లాడే పుస్తకాలు, దృశ్య శ్రవణ సామగ్రి, బ్రెయిలీ మొ॥ ఆధారాలను ఉపయోగించవచ్చు.

## ఆశించబడిన అభ్యసన ఫలితాలు

## అభ్యాసకులు

1. వివిధ రకాలైన చారిత్రక, పురావస్తు ఆధారాలను గుర్తించగలుగుతారు.
2. వారి సొంత భాషలో ఆధారాలను వ్యాఖ్యానించగలుగుతారు.
3. ఉపయోగించిన ఆధారాలను మూల్యాంకనం చేయగలుగుతారు.
4. సమగ్ర అవగాహన ఏర్పడ డానికి అనేక ఆధారాలను ఉపయోగించవలసిన అవసరాన్ని గుర్తిస్తారు.

## ఆధారాలలో రకాలు

**సాహిత్య ఆధారాలు :** కాగితంపైన తమ ఆలోచనలను, భావాలను వ్యక్తంచేయడానికి ముందు చెట్టు బెరళ్ళపైన, తాటి ఆకులమీద వ్రాసేవారని విద్యార్థులకు తెలియజేస్తూ సాహిత్య ఆధారాలపై చర్చప్రారంభించ వచ్చు. మన చరిత్రలో గతంలో జరిగిన విషయాలను తెలుసుకోవడానికి సంబంధించిన వ్రాతప్రతులు దేవాలయాలలో, మఠాలలో, సంగ్రహాలయాలలో, కొన్ని కుటుంబాల వ్యక్తిగత సేకరణలలో ఉన్నాయి. అవి మత సంబంధమైన, ప్రజల జీవితాలకు సంబంధించిన, పరిపాలనా పరమైన, విజ్ఞానశాస్త్రము, విద్య, వివిధ రాజవంశాల, రాజుల వివరాలకు సంబంధించినవి. అవి సంస్కృతము, ప్రాకృతము, తమిళం, అనేక ప్రాంతీయ భాషలలో ఉన్నాయి.



**మనగతం -1 :** 6వ తరగతి చరిత్ర పాఠ్యపుస్తకం NCERT

**ఒక్కరుగా, జంటలుగా, సమూహాలలో చేయగల కృత్యము :**

1. నీవు వ్రాతప్రతిని ఎప్పుడైనా చూచినావా?
2. ఎక్కడ దొరికింది?
3. ఉపయోగించబడ్డ పదార్థం ఏమిటి?
4. వ్రాయడానికి వాడబడ్డ ఇతర పదార్థాలు ఏమిటి?
5. నీ భావాలను వ్యక్తం చేయడానికి ఇప్పుడు ఏ పదార్థాలను వాడుతున్నావు?
6. వ్రాయడానికి వాడే ఈ పదార్థాలలో మార్పులు కాలక్రమంలో ఎలావచ్చాయో తెలియజేసే ఒక కాలక్రమ పట్టిక తయారుచేయుము (time line)

మానవులకు లోహాలకు సంబంధించిన పరిజ్ఞానం పెరిగే కొద్దీ వ్రాయడానికి వారు ఉపయోగించే సామగ్రి మారుతూ వచ్చింది. ఉదాహరణకు రాగి, కంచు, కాగితం మొ॥నవి. సాహిత్య గ్రంథాలలో అనేక రకాలున్నాయి. అవి మత సంబంధమైన, పరిపాలనా సంబంధమైన, విద్య తదితర అనేక విషయాలకు సంబంధించినవి. లిఖిత గ్రంథాలు అనేక భాషలలో ఉన్నాయి. అవి వ్రాయబడిన శైలులు కూడ విభిన్నంగా ఉన్నాయి. అవి పద్యం, గద్యం, కథలు, సంభాషణలు, పాటలు మొదలైనవి. వాటిలో కొన్నింటిని మీరు విద్యార్థులకు వివరించే ఉంటారు. ధర్మసూత్రాలు, స్మృతులు మనకు తెలిసిన కొన్ని న్యాయశాస్త్ర గ్రంథాలు. వీటిలో రాజులు, పరిపాలకులు, ప్రజల యొక్క విధులు పేర్కొనబడ్డాయి. వీటిలో ఆస్తి సంబంధమైన అంశాలు, నేరాలకు సంబంధించి శిక్షలు మొదలైనవి ఉన్నాయి. పరిపాలనకు సంబంధించిన అంశాలలో కౌటిల్యుని అర్థశాస్త్రం ప్రముఖమైన గ్రంథము. వైద్యశాస్త్రంలో చరకుడు వ్రాసిన చరకసంహిత, శస్త్ర చికిత్సలో సుశ్రుతుడు వ్రాసిన సుశ్రుత సంహిత చాలముఖ్యమైనవి. మనం పరిశోధిస్తున్న ఆయా ఇతివృత్తాలలో సందర్భాన్ని బట్టి వీటిని పేర్కొనవచ్చు. మీ పాఠ్యపుస్తకాన్ని సమగ్రంగా పరిశీలించి, ఆయా ఇతివృత్తాలను చర్చించేటప్పుడు సంబంధిత గ్రంథాల గురించి పేర్కొన్నారో లేదో గమనించాలి. స్త్రీలు, పురుషులు వ్రాసిన సాహిత్య ఆధారాలను కూడ జోడించాలి. భక్తి ఉద్యమాన్ని గురించి చర్చించేటప్పుడు కవయిత్రులైన ఆండాళ్, మీరాబాయి మొదలగువారి రచనల గురించి చర్చించాలి. అండాళ్ తిరుప్పావై, నాచియార్ తిరుమోళి అనే గ్రంథాలను రచించినారు. ఈ రెండు గ్రంథాలు తమిళంలోనే ఉన్నాయి. అవి మోక్ష సాధనలో భక్తి ప్రాముఖ్యాన్ని తెలియజేస్తాయి. అదేవిధంగా మీరాభాయి యొక్క పదావళి 'భక్తి' ప్రాముఖ్యతను వివరిస్తుంది. ఈ గ్రంథాలన్నీ వారు వ్రాసిన కాలంనాటి సమాజ పరిస్థితులను చిత్రిస్తున్నాయి. ఈ భక్తకవులు (saint poets) ప్రాంతీయ భాషలను, సాహిత్యాన్ని సుసంపన్నంచేశారు. కళలను, సంస్కృతిని బలోపేతం చేశారు. ఉత్తర దక్షిణ భారతదేశంలో చాలా దేవాలయాలు ఈ యోగినులకు / భక్తి సాహిత్య కవయిత్రులకు (women saints) అంకితం చేయబడ్డాయి. ఆ స్త్రీ పురుష, భక్తులు వాడిన సంగీత వాయిద్యాలు ఈనాటికి జనసామాన్యం పాడేపాటలలో వాడతారు.

తమిళ ఇతిహాసము శిలప్పాదికారం మొదలైన గ్రంథాలలో స్త్రీల గురించిన ప్రస్తావన ఉంది. అత్యున్నత ఆధ్యాత్మిక గ్రంథాలైన ఉపనిషత్తులలో గార్గి మొదలైన మహిళా జ్ఞానుల గురించి పేర్కొనబడింది. ఆమె గొప్ప ఆధ్యాత్మిక వేత్త. బ్రహ్మజ్ఞాని, పండితురాలు. రాజా స్థానాలలో జరిగిన చర్చలలో పాల్గొన్నది. సాహితీ గ్రంథాలలో పాలకుల జీవిత చరిత్రలు కూడ ఉన్నాయి. వాటిలో చాల భాగం ఆస్థాన పండితులు వ్రాసినవి. బాణుడు 'హర్షచరిత్ర'ను బిల్హణుడు 'విక్రమాదిత్య చరిత్ర'ను వ్రాసాడు. కల్హణుని 'రాజతరంగిణి' కాశ్మీరు చరిత్రను తెలియజేస్తుంది. చాంద్ బర్దాయి 'పృధీరాజ్ చరిత్ర'ను వ్రాశాడు (పృధీరాజోరాసో) ప్రాచీన కాలంనాటి మహాసామ్రాజ్యాల గురించి చర్చించేటప్పుడు ఇలాంటి వెన్నింటినో జోడించవచ్చు. చరిత్రకు సంబంధించిన సమగ్ర అవగాహన కొరకు పురావస్తు ఆధారాలతో పాటు సాహితీ ఆధారాలను కూడ జోడించాలని విద్యార్థులకు తెలియజేయాలి.

## సమూహాలలో ఈ క్రింది కృత్యము చేయాలి

| క్ర. సంఖ్య | రచయిత | గ్రంథము | ఏకాలానికి చెందినవారు |
|---|---|---|---|
| | | | |
| | | | |
| | | | |
| | | | |

## విభిన్న కాలాలలో భారతదేశాన్ని సందర్శించిన వారి వివరాలు

విభిన్న కాలాలలో అనేక మంది విదేశీయులు భారతదేశాన్ని సందర్శించారు. వారు సందర్శించడానికి అనేక కారణాలున్నాయి. కొందరు యాత్రికులుగా వచ్చారు. కొందరు ప్రఖ్యాత విశ్వవిద్యాలయాలైన తక్షశిల, నలందలలో చదువుకోవడానికి వచ్చినారు. బౌద్ధమతాన్ని గురించి విస్తృతంగా తెలుసుకోవడానికి వచ్చిన బౌద్ధ యాత్రికులు వారి రచనల ద్వారా అమూల్యమైన సమాచారాన్ని అందించారు. మన దేశాన్ని సందర్శించిన యాత్రికులందరూ మన సంస్కృతి, వారసత్వము, విద్యావ్యవస్థ, మతము, సమాజము, పాలకుల గురించిన ఎంతోగొప్ప సమాచారాన్ని అందించినారు. గతాన్ని గురించి తెలుసుకోవడానికి ఆ ఆధారాలు ఎంతో తెలువైనవి. బోధనాభ్యసన ప్రక్రియలో ఇతర ఆధారాలతో పాటు ఈ విదేశీ వ్యక్తుల ఆధారాలను పరిగణించాలని తెలియజేయాలి. ఆయా వ్యక్తుల రచనలలో వారి సొంత అభిప్రాయాలు, వారి ఆసక్తులు కూడ ఇమిడి ఉంటాయని, తగినంత మేర ఆధారపడాలని తెలియజేయాలి. చంద్రగుప్త మౌర్యుని ఆస్థానంలోని గ్రీకు రాయబారి మెగస్తనీసు రచించిన ఇండిక దీనికి ఒక ఉదాహరణ. ఆ పుస్తకం పోయినా ఆయన గ్రంథంలోని అంశాలు ఇతర గ్రీకు రచనలలో ఉటంకించబడ్డాయి. ఈగ్రంథం మౌర్య పరిపాలనా కాలం గురించి, అలెగ్జాండర్ దండయాత్ర గురించి తెలియజేస్తుంది. చాలమంది – చైనా యాత్రికులు భారతదేశాన్ని సందర్శించారు. 1600 సంవత్సరాల క్రితం గుప్తుల కాలంలో ఫాహియాన్ భారతదేశాన్ని సందర్శించినాడు. హ్యూయన్‌త్సాంగ్ హర్షుని ఆస్థానంలో చాల కాలం ఉన్నాడు. అతడు చాల సంస్కృత గ్రంథాలను చైనా భాషలోనికి అనువాదం చేశాడు. అతడు నలందా విశ్వవిద్యాలయంలో విద్యాభ్యాసం చేస్తూ తన అనుభవాలను, గ్రంథస్థం చేశారు. అతని తరువాత భారతదేశాన్ని సందర్శించిన యాత్రికుడు 'అల్‌బెరూని' అతని 'కితాబుల్ హింద్' అనే గ్రంథం ఆ కాలం నాటి ప్రజల, సమాజం గురించి తెలుసుకోవడానికి ఉపయోగపడుతుంది. ఇతి వృత్తాన్ని బట్టి ఇలాంటి అనేక ఉదాహరణ లివ్వవచ్చు. పటం ద్వారా వారు ప్రయాణించిన మార్గం, వారు సందర్శించిన స్థలాలను చూపవచ్చును.

సామాన్య ప్రజలు కూడ అనేక సాహిత్య రచనలు చేశారు. వాటిని జాతక కథలు, పంచతంత్ర కథల ద్వారా చదవవచ్చు. జాతక కథలు స్థూపాల గోడలమీద (railings of stupas) ఫ్రెస్కో అజంతా చిత్రాలపై చూడవచ్చు. ఇవి ఆనాటి మన కళ, సంస్కృతులకు ప్రతిబింబాలు. ఈ కథలు జంతువులు, పురుషులు / స్త్రీలు మొదలగు పాత్రల ద్వారా అనేక విషయాలు తెలుపుతాయి.

### జంటలలోను, సమూహాలలోను నిర్వహించదగిన కృత్యము

| విభిన్న హోదాలలో భారతదేశాన్ని సందర్శించిన వ్యక్తులు | వారు సందర్శించిన కాలం | వాటి వివరాలు, వారి గ్రంథాలు | వారి గ్రంథాలలో ప్రముఖంగా పేర్కొన్న అంశాలు |
|---|---|---|---|
| | | | |
| | | | |

## నాణేముల అధ్యయన శాస్త్రము (Numismatic)

నాణెములు, పేపర్‌కరెన్సీలను అధ్యయనం చేసే శాస్త్రమే నాణేల అధ్యయన శాస్త్రం దీనివల్ల ఆయా కాలాలనాటి ఆర్థిక వ్యవస్థ, ప్రజల స్థితిగతులు తెలుస్తాయి. విలువైన నాణేలు, పెద్దస్థాయిలో చెలామణీలో ఉండడమనేది మెరుగైన ఆర్థిక పరిస్థితులకు సంకేతం. మన చారిత్రక యుగాలలో బంగారం, వెండి, రాగి, సీసముతో తయారుచేసిన నాణాలు వాడినారు. ఆ తరువాత పేపరు కరెన్సీని వాడినారు. ముద్రలు వేయబడిన దీర్ఘచతురస్రాకారంలోనూ, చతురస్రాకారంలో, గుండ్రంగాను ఉన్న నాణేలను అతి ప్రాచీనకాలంలో వాడినారు. తరువాత కాలాలలో నాణెములను రాజ వంశాలు జారీ చేయడం వలన వాటిపై ఆయా రాజుల పేర్లు ముద్రించబడినాయి. మీరు సంగ్రహాలయాలలో గుప్తులు, కుషాణులు ఆ తరువాత కాలాల నాణేలను చూచి ఉంటారు. మీరు అభ్యాసకులతో కింది ఆసక్తికరమైన సమాచారాన్ని ఈ ఉదాహరణ ద్వారా పంచుకోవచ్చును.


An Indo-Greek coin · A Kushana coin · Punch-marked Coin · A Satavahana coin · A Shaka coin · Silver Coin bearing the name of Queen Nur Jahan

జహంగీరు వెండి నాణెం పై ఒక వైపు తన పేరును రెండవ వైపు తన రాణి నూర్జహాన్ పేరుతో ఉన్న శాసనమును ముద్రించినాడు. కొన్ని నాణెములు మతపరమైన, ఐతిహాసిక చిహ్నాలను సూచిస్తాయి. క్రింది కృత్యం ద్వారా ఈ విషయాన్ని ఇంకా చక్కగా వివరించవచ్చు.

### సమూహాలలోను, జంటలలోను చేయవలసిన కృత్యం

ప్రస్తుతం ఉపయోగిస్తున్న కొన్ని నాణేలను విద్యార్థులకు చూపండి. అప్పుడు

1. వాటి పై వ్రాసిన దానిని చదవమనండి
2. ఏ గుర్తులను వాడినారు?
3. ఏ బొమ్మలు ప్రముఖంగా కనబడుతున్నాయి?

4. ఏ లోహాన్ని వాడినారు?

5. సంస్మరణార్థం విడుదల చేయబడిన నాణేలు అంటే ఏమిటి?

6. ఎవరైనా ఒక గొప్పవ్యక్తి సంస్మరణార్ధం నాణెములు జారీ చేయబడి ఉంటే వారి పేరు గుర్తు చేసుకుని చెప్పగలరా?

**శాసనాలు**

శాసనాలను అధ్యయనం చేయడాన్ని శాసనాధ్యయన శాస్త్రము అంటారు. ప్రాచీన కాలానికి సంబంధించిన శాసనాలను రాళ్ళు, స్తంభాలు, రాతిపలకలు, భవనాల గోడలు, స్మారక చిహ్నాలు, దేవాలయాల పైన చెక్కినారు. శాసనాలు అనేకరకాలైన సందేశాలను తెలుపుతాయి. దేశంలోని అనేక ప్రాంతాలలో దొరికిన అశోకుని శిలాశాసనాలను ఉదాహరణలుగా చూపవచ్చు. అశోకుని శాసనాలలో చాల భాగము ప్రాకృత భాషలో బ్రాహ్మీలిపిలో వ్రాయబడింది. ఆఫ్ఘనిస్తాన్‌లోని కాందహార్‌లో దొరికిన శాసనము ఖరోష్ఠిలో వ్రాయబడింది. ఇది గ్రీకు భాషలో అరామిక్ లిపిలో వ్రాయబడింది. పాఠ్యపుస్తకాల నుండి అనేక బొమ్మలను, ఎలక్ట్రానిక్ ఆధారాలు మొ॥ వానిని చూపవచ్చు.

మన చారిత్రక విశేషాలను, విశిష్ఠతను, సుసంపన్నమైన సాంస్కృతిక వారసత్వాన్ని, వైవిధ్యాన్ని తెలుసుకోవడానికి ఈ ఆధారాలు ఎంతోముఖ్యం. కళాఖండాలు, వస్తువులు, భవనాల రూపంలోనున్న పురాతత్వ అవశేషాలు ఈ ఇతివృత్తాలను అధ్యయనం చేయడానికి అవసరం విద్యార్థులకు ప్రాచీన మానవ అవశేషాలను, స్థూపాలను, వర్ణ చిత్రాలు మొదలైన వాటిని చూపించవచ్చు. వీటన్నింటి సమన్వయంతో ఈ ఇతివృత్తాన్ని సమగ్రంగా అర్థం చేసుకుంటారు.

**విద్యార్థులకు ఈ క్రింది కృత్యాలను ఇస్తూ ద్విభాషా పద్ధతిలో వాళ్ళ భావాలను వ్యక్తం చేయమని ప్రోత్సహించవచ్చు**

- ఒక ప్రాజెక్టు ఇతి వృత్తాన్ని గుర్తించండి.
- ఆధారాలను అన్వేషించండి, ఇవి స్థానికంగా దొరుకుతున్నాయేమో కనుక్కోండి.
- మీ కుటుంబంలో చుట్టు ప్రక్కల సమాజంలో క్విట్ ఇండియా ఉద్యమంలోగాని, దేశవిభజన సమయంలో గాని పాల్గొన్న వారిని గుర్తించండి వారిని కలిసి వారి ద్వారా మౌఖికంగా సమాచారాన్ని తెలుసుకోండి.

ఈ ఆధారాలను ఉపయోగిస్తూ తరగతి గదిని భాగస్వామ్య యుతంగా ఆసక్తికరంగా చేయవచ్చు. ప్రశ్నలడుగుతూ, వారి సందేహాలను తెలియజేయమని ప్రోత్సహిస్తూ, అదనపు సమాచారాన్నిస్తూ అభ్యసన ప్రక్రియను కొనసాగించవచ్చు. ఆసక్తి లేని వారిని ఎదురుతిరిగే వారిని తరగతిలో గొడవ చేసే వారిని గమనించవచ్చు. మిశ్రమ సమూహాలను తయారుచేయడం ద్వారా సహకార అభ్యసనాన్ని ప్రోత్సహించవచ్చు పటాలు, నమూనాలు, విజువల్స్ (visuals) మొదలగు బోధనా సామాగ్రిని ఉపయోగించవచ్చు. చారిత్రకాంశాలను అర్థం చేసుకోవడంలో ఆధారాల ఆవశ్యకతను తెలుసుకోవడంలో ఇవి సహకరిస్తాయి.

ప్రాజెక్టు పని, వ్యాసరూప, లఘు సమాధాన ప్రశ్నల ద్వారా విద్యార్థులను మూల్యాంకనం చేయవచ్చు. వాళ్ళ సొంత భాషలో రాయమని విద్యార్థులను ప్రోత్సహించవచ్చు.

## ఇతి వృత్తం జీవనోపాధి (Liveli Hoods)

గ్రామీణ పట్టణ ప్రాంతాలలో ప్రజల జీవనోపాధులు విభిన్నంగా ఉంటాయి. జీవనోపాధిని సముపార్జించుకోవడానికి వ్యక్తులకు ఉండే అవకాశాలు ఒకే రకంగా ఉండవు. వారు నివసించే ప్రాంతము, ఆ ప్రాంత సంస్కృతి, అక్కడి వనరులనుబట్టి వారు చేసే పని ఆధారపడి ఉంటుంది. కొంతమందికి సంవత్సరం అంతా పని ఉంటుంది. ఉదా : కుటీర, చిన్న తరహా పరిశ్రమలు, సేవారంగము మొ॥నవి వ్యవసాయ రంగానికి సంబంధించిన నాటడం, కలుపుతీయడం, పంట నూర్పిడి మొదలైన పనులు సంవత్సరంలో కొంతకాలమే ఉంటాయి. ఒక్కో పనిలో ఒక్కో సమస్య ఉంటుంది. ఈ సవాళ్ళు వ్యక్తి వ్యక్తికి, సమూహం సమూహానికి మారుతుంటాయి.

- గ్రామీణ, పట్టణ ప్రాంతాలలో వారి సంపాదనా మార్గాలను గుర్తించండి.
- వారందరి సంపాదనకు సమాన అవకాశాలున్నాయో పరిశీలించండి
- విభిన్న ప్రదేశాలలో వారి వారి పరిస్థితులకు, సవాళ్ళకు మధ్యగల తేడాలను, పోలికలను వివరించండి.

## సూచించబడిన బోధనా ప్రక్రియలు : (Suggested Pedagolical Process)

గ్రామీణ, పట్టణ ప్రాంతాలలో స్త్రీ, పురుషులకు విభిన్నమైన జీవనోపాధులు అందుబాటులో ఉంటాయి. దీనికి అనేక కారణాలున్నాయి. ఈ విషయాన్ని విద్యార్థులు 'జీవనోపాధి' అనే ఈ ఇతివృత్తంలో అవగాహన చేసికొని వివరిస్తారు. విద్యార్థులను వారి జిల్లాలోను, గ్రామాలలోను జీవనోపాధికి గల ఆధారాలను, జట్లుచేసి, ఆ జట్లలో, చర్చించమనండి. వివిధ రకాల జీవనోపాధులను వాటిలో ఉండే సమస్యలను వివరించడానికి ప్రోత్సహించండి. విభిన్న సాంఘిక ఆర్థిక నేపథ్యం గల స్త్రీ పురుషుల వృత్తుల గురించిన వివరాలను case studies దృశ్యశ్రవణ ప్రదర్శనలను ప్రదర్శించండి వాటిపై చర్చించడం ద్వారా విద్యార్థుల అభిప్రాయాలు తెలుసుకోండి. స్త్రీ, పురుషులు చేసే వ్యవసాయ పనుల గురించి తెలియజేయడానికి విద్యార్థులను వ్యవసాయ క్షేత్రానికి క్షేత్ర పర్యటనకు తీసుకుని వెళ్ళండి. ఒకవేళ పాఠశాల పట్టణ ప్రాంతంలో ఉంటే భవన నిర్మాణ ప్రదేశానికో, కర్మాగారానికో, మార్కెట్‌కో తీసుకొని వెళ్ళండి.

వీటితో పాటు విభిన్న వృత్తులపై సర్వే పద్ధతి, పాత్ర చిత్రణ, ఇతర భాగస్వామ్య పద్ధతులను ఉపయోగించవచ్చు. పాఠశాలలలో సంతలు నిర్వహించవచ్చు. ఈ ఇతివృత్త బోధనలో భాగంగా గ్రామీణ, పట్టణ ప్రాంతాలలోని విభిన్న ఉత్పత్తులను కూడ ప్రదర్శించవచ్చు.

## సమవయస్క సమూహాలలో నిర్వహించవలసిన కృత్యము(Activity to be done with mixed groups)

బోధనా పద్ధతిలో భాగంగా కృత్యాధారితమైన చర్చలు నిర్వహించవచ్చు జీవనోపాధి అనే భావనను పరిచయం చేయడానికి ఉపాధ్యాయుడు విద్యార్థుల మధ్య చర్చ ద్వారా ప్రారంభించవచ్చు. విద్యార్థుల తల్లిదండ్రుల వృత్తి గురించిన చర్చతో బోధనను ప్రారంభించవచ్చు.

ఉదా : వాళ్ళుచేసే పని, ఆ పని ఎలా చేస్తారు, ఎంత సంపాదిస్తారు, ఆ సంపాదనతో ఏమి చేస్తారు? ఎలా ఖర్చు చేస్తారు? మొదలైనవి.

ఈ చర్చ ద్వారా జీవనాధారం అంటే డబ్బు సంపాధించడానికి చేసే వృత్తి అని, వారు సంపాదించిన డబ్బుతో ఆహారం, నివాసం, బట్టలు మొ॥నవి కొంటారని తెలియజేయాలి. ప్రజలు తమ జీవితావసరాలు తీర్చుకోవడానికి అనేక రకాలైన వృత్తులు, పనులు చేస్తారని ఈ చర్చ ద్వారా అర్థమవుతుంది. విద్యార్థులు విభిన్న వృత్తులను గుర్తించేలా చేయడానికి ఈ క్రింది 3 కృత్యాలు ఇవ్వబడ్డాయి.

1. ఉపాధ్యాయుడు పాఠ్యపుస్తకంలో ఉన్న విషయాలతో పాటు మరికొన్ని ముద్రించిన బొమ్మలు, చేతితో గీసిన చిత్రాలు చూపవచ్చు.
2. వేర్వేరు వృత్తుల వారి బొమ్మలు వేయమని పిల్లలను ప్రోత్సహించవచ్చు.
3. కొన్ని ప్రశ్నలు తయారుచేసికొని, వాటి ద్వారా చిన్నస్థాయి సర్వే నిర్వహించడానికి విద్యార్థులను ప్రోత్సహించవచ్చు.

## కృత్యము : 1

ఉపాధ్యాయుడు పాఠ్యపుస్తకంలోని బొమ్మలకు అదనంగా వివిధ వృత్తుల ప్రజల మరికొన్ని బొమ్మలను విద్యార్థులకు చూపవచ్చు. వాటిని అందరికి అందుబాటులో ఉండేలా బోర్డు పై ప్రదర్శించవచ్చు జీవనోపాధి గురించిన వార్తా పత్రికలలోని సమాచారాన్ని, బొమ్మలను సేకరించవచ్చు. ప్రత్యేకావసరాలు గల పిల్లల కోసం ఇదే అంశంపై ప్రత్యేక దృశ్యశ్రవణ పరికరాలను సేకరించవచ్చు. దీని ఆధారంగా ఉపాధ్యాయుని మార్గదర్శకత్వంలో ఈ క్రింది అభ్యాసం చేయవచ్చు.

1. ఈ క్రింది వీడియోలో లేక బొమ్మలో ప్రజలు చేస్తున్న పని గురించి వ్రాయండి లేక చెప్పండి.
2. ఏవి వ్యవసాయానికి సంబంధించినవో ఏవి కావో గుర్తించండి.
3. మీ ఇల్లు / పాఠశాల చుట్టు ప్రక్కల ఉండే వృత్తుల పేర్లు వేర్వేరు భాషలలో వ్రాయండి (తెలుగు, ఇంగ్లీష్, హిందీ)

| వ్యవసాయ సంబంధ పనులు | వ్యవసాయానికి సంబంధం లేని పనులు | పురుషులు / స్త్రీలు / ఇద్దరు | గ్రామీణ / పట్టణ | డబ్బుల కోసం చేసేవి / ఉచితంగా చేసేవి |
|---|---|---|---|---|
| | | | | |
| | | | | |
| | | | | |

దీనివల్ల విద్యార్థులలో గుర్తించడం, వర్గీకరించడం, వ్రాయడం, భావప్రకటనా నైపుణ్యాలు వికసింప జేయవచ్చు ఈ నైపుణ్యాల వికాసం కొరకు చిత్రాలు, ఆడియో వీడియోలు, దృశ్య శ్రవణ పరికరాలు

ఉపయోగించవచ్చు. విద్యార్థులలో భాషా వైవిధ్యాన్ని గుర్తించేలా చేయవచ్చు. వివిధ భాషలు నేర్చుకోవడానికి ప్రోత్సహించవచ్చు.

వివిధ వృత్తులకు వివిధ భాషలలో వివిధ పేర్లుంటాయి. ఉదా : contractor / thekedar, mason మేస్త్రీ wage labour / cooli మొదలైనవి విద్యార్థులను వివిధ భాషలలో ఈ వృత్తుల పేర్లు వ్రాసి ఒక చార్టు ద్వారా ప్రదర్శించడానికి ప్రోత్సహించండి. వివిధ భాషలు మాట్లాడే విద్యార్థులు ఈ చార్టును ఇంకా విస్తరించవచ్చు. ఈ అభ్యాసము విద్యార్థులలో భాషావైవిధ్యం యెడల గౌరవాన్ని పెంపొందిస్తుంది.

జీవనోపాధి అవకాశాలు వర్గీకరణ చాల విస్తృతమైనది పైన చెప్పిన పద్ధతులలోనే వ్యక్తుల జీవనోపాధి ఉండదు. దీనికి ఒక పరిమితమైన సరిహద్దు ఏమి లేదు. విభిన్న ప్రదేశాలలో ఉన్న వ్యక్తుల ఉద్యోగ వివరాలను మొదటిసారిగా చిన్న స్థాయి విద్యార్థులకు పరిచయం చేస్తున్నాము కనుక కొంత సరళతరం చేయడం కూడ అవసరం.

తరువాత గ్రామీణ ప్రాంతాలలోని ప్రజల వృత్తుల పై చర్చించవచ్చు. ఇవి సాధారణంగా :

పట్టణ ప్రాంతాలలో ప్రజలు సాధారణంగా వ్యవసాయేతర వృత్తులు చేస్తుంటారు. ప్రధానంగా పరిశ్రమలు, కర్మాగారాలు, సేవారంగ వృత్తులు చేస్తుంటారు. వారిని ఈ క్రింది విధంగా వర్గీకరించవచ్చు.

'Social and Political Life-1' సామాజిక రాజకీయ జీవితం పాఠ్యపుస్తకంలో 2 అధ్యాయాలలో ఇవ్వబడింది. దేశం మొత్తంలోని ఉద్యోగితా దృశ్యం గురించిన ఒక సునిశితమైన వివరణ ఇవ్వండి.

## కృత్యము : 2

విద్యార్థులు జంటలుగా తమ తరగతి గది నుండి బయటికి వెళ్ళి వివిధ వృత్తులలో పనిచేస్తున్న వారి బొమ్మలు గీసి, వివరించాలి. ఈ బొమ్మలను తరగతిలోని నోటీస్ బోర్డుపై వివిధ వర్గీకరణల క్రింద display చెయ్యాలి. ఈ కృత్యం విద్యార్థులలో గుర్తించడం, వర్గీకరించడం, పరిశీలించడం అనే నైపుణ్యాలను అభివృద్ధి చేస్తుంది.

పట్టణప్రాంతాలలో / మహానగరాలలో చదువుతున్న విద్యార్థులు గ్రామీణ ప్రాంతాలలోని ప్రజల జీవితాన్ని గురించి పూర్తిగా అర్థంచేసుకోలేకపోవచ్చు. అలాగే గ్రామీణ ప్రాంతాల విద్యార్థులు కూడ బట్టలు కుట్టే లేదా రెడీమేడ్ బట్టలషాపు, బహుళ అంతస్థులు షాపింగ్‌మాల్ గురించి ఊహించలేకపోవచ్చు. ఈ రెండు పరిస్థితులను ఉపాధ్యాయుడు ఆ సన్నివేశాన్ని అర్థం చేసుకునేందుకు సహాయపడాలి. వ్యవసాయం, చేపల మార్కెట్, షాపింగ్ కాంప్లెక్స్‌లో అమ్మకాలు, కొనుగోళ్ళు, బట్టల తయారీ పరిశ్రమ మొదలైన వాని వీడియోలు, చలనచిత్ర క్లిప్పింగ్స్ చూపించడం ద్వారా ఈ సమస్యకు పరిష్కరించవచ్చు.

## కృత్యము :3

ఈ పాఠ్యపుస్తకంలో ఈ పాఠ్యాంశ వివరణలో వివరణా పద్ధతి ద్వారా వివరించినాము దీనికి సహాయకారంగా సర్వే పద్ధతిని కాక లఘు నోట్‌బుక్ ఆధారిత సర్వే పద్ధతిని ఉపయోగించవచ్చు.

విద్యార్థులను వేర్వేరు పనులు చేసే వ్యక్తులను కలవమని చెప్పాలి. చాల మంది విద్యార్థుల తల్లిదండ్రులు కూడ ఆ వృత్తులు చేస్తూ ఉండవచ్చు. ఉపాధ్యాయుడు వాళ్ళ తల్లిదండ్రులు చేసే పని స్వభావాన్ని గురించిన సమాచారాన్ని సేకరించ మనవచ్చు. లేదా ఈ క్రింది వివరాలను సేకరించమని చెప్పవచ్చు.

1. లింగం 2. వృత్తి 3. ఆ వృత్తిలో ఉండే పనులు ఏమిటి?

4. ఏ సమయంలో ఇంటి నుండి వెళ్ళాలి, తిరిగి రావాలి?

5. వాళ్ళ పని ప్రదేశానికి ఎలా వెళతారు?

6. వారికి రోజుకు / వారానికి / నెలకు ఎంత చెల్లిస్తారు?

7. వారికి రోజూ పని దొరుకుతుందా? ఏ నెలలో ప్రతి రోజూ దొరకుతుంది? ఏ నెలలో ఎందుకు ప్రతిరోజూ పని దొరకదు?

8. ఆ పని ద్వారా వచ్చే ఆదాయం కుటుంబానికి సరిపోతుందా? లేదా? ఒక వేళపై ప్రశ్నకు సమాధానం 'లేదు' అయితే ఏ ప్రత్యామ్నాయ పద్ధతి ద్వారా సంపాదిస్తారు.

ఈ జాబితాకు అదనంగా కూడ కలపవచ్చు. వివిధ వృత్తులలో ఉండే ప్రజలు ఎదుర్కొనే సమస్యలు, సవాళ్ళు ఈ కృత్యం ద్వారా తెలుస్తాయి. ఈ సర్వే ఆధారంగా ఉపాధ్యాయుడు ప్రజలు వారి జీవితంలో ఎదుర్కొనే విభిన్న సమస్యలు, సవాళ్ళు చర్చిస్తాడు.

**ఉపాధ్యాయుడు ఈ క్రింది అంశాలపై కేంద్రీకరించవచ్చు**

- పని యొక్క ఉద్దేశ్యం, ప్రాముఖ్యత విద్యార్థుల మనస్సులో వృత్తుల వైవిధ్యం, వృత్తి యెడల గౌరవాన్ని కలిగించడం.
- లింగాధారిత పని విభజన / కృత్యము అనేది లేదు.
- వివిధ వృత్తుల మధ్య వారు గుర్తించిన పోలికలు, తేడాలు
- స్త్రీలకు, పురుషులకు చెల్లించే వేతనాలు మధ్య తేడాలు.
- పై మూడు కృత్యములు పూర్తయిన తర్వాత విద్యార్థులను వారు సేకరించిన సమాచారాన్ని క్రింది పట్టికలో పొందుపచవలెను.

| రంగము | వృత్తిపేరు (వారు చూసిన బొమ్మలు / చేతితో గీసినవి / లఘు సర్వేలు ఆధారంగా నింపవచ్చు) |
|---|---|
| **పారిశ్రామిక వర్గీకరణ** | |
| 1. వ్యవసాయం, అనుబంధ కృత్యాలు | |
| 2. పరిశ్రమ | |
| 3. సేవా రంగము | |
| **వృత్తి వర్గీకరణ** | |
| గ్రామీణ ప్రాంతాలు | |
| 1. వ్యవసాయ కార్మికులు | |

| | |
|---|---|
| 2. రైతులు | |
| 3. వ్యవసాయేతర పనులు | |
| • వ్యవసాయేతర స్వయం ఉపాధి పనులు | |
| • వ్యవసాయేతర పనులలోని కార్మికులు | |
| **పట్టణ ప్రాంతాలు** | |
| 1. స్వయం ఉపాధి / యజమానులు | |
| 2. నెలవారి జీతాలు పొందేవారు | |
| 3. రోజువారి జీతాలు పొందే కార్మికులు | |

## ఉపాధ్యాయుడు ఐదో రకమైన మరికొన్ని సమస్యలను కూడ చర్చలో భాగం చేయవచ్చు
**(Teacher can also integrate generic issues in thy discussion)**

- తన సమీప పరిసరాలలో, ఎవరైనా పిల్లలు బాలకార్మికులుగా పనిచేస్తుంటే దానిని కూడ చర్చించవచ్చు. బాలకార్మికులుగా పిల్లలు ఉండడాన్ని గురించి తరగతిలో చర్చించి విద్యార్థుల అభిప్రాయాలను తెలుసుకోవచ్చు. దీనిని గురించి ప్రభుత్వ విధానాలను తెలియజేయవచ్చు.
- సాధారణంగా పురుషులు ఎలాంటి వృత్తులు చేస్తుంటారు; స్త్రీలు ఎలాంటి వృత్తులు చేస్తుంటారు అనే అంశం పై చర్చించవచ్చు.
- కొందరికి ఎందుకు ఎక్కువ పొలం ఉంటుంది, కొందరికి ఎందుకు తక్కువ పొలం ఉంటుంది అని ఉపాధ్యాయుడు పిల్లలను ప్రశ్నించవచ్చు. పట్టణ ప్రాంతాలలో కొందరికి సొంత ఇళ్ళు ఉంటాయి కొందరు అద్దె ఇంట్లో ఉంటారు. కొన్ని కుటుంబాలకు ఎక్కువ స్థిర, చర ఆస్తులుంటాయి కొన్ని కుటుంబాలకు చాలా తక్కువ ఆస్తులుంటాయి. మనం వివరాలలోనికి పోనక్కరలేదు. కేవలం పిల్లలు వీటిని గుర్తించడానికి అవకాశాలు ఇవ్వవచ్చు.
- ఉపాధ్యాయుడు విద్యార్థులను కొన్ని దుకాణాల నుండి కొన్ని వివరాలు సేకరించమనాలి. వాటి పరిమాణం, అమ్మిన వస్తువులు, వస్తువుల ధరలు మొదలగునవి వంటి ప్రశ్నలు అడగవచ్చు. ఉదా : కొందరు ఎందుకు రోడ్లపై అమ్ముతుంటారు కొందరు దుకాణాలలో అమ్ముతుంటారు పిల్లలను వారి తల్లిదండ్రులతో మాట్లాడి కొంత సమాచారం సేకరించమని చెప్పవచ్చు.

**ఉదాహరణకు :** వారి తల్లిదండ్రులు ఎక్కడి నుండైనా ఇప్పుడున్న ప్రదేశానికి వలస వచ్చినారా, ఎందుకు వలస వచ్చినారు; వాళ్ళ తాతలు ఏమి చేసేవారు, ఇలా వలస రావడం వల్ల వాళ్ళకు వచ్చిన ప్రయోజనం ఏమిటి? మొదలైనవి.

## అభ్యాసాలు, ప్రశ్నలు – వాటి ఉద్దేశ్యాలు (Exercises question and their motives)

జీవనోపాధి అనే ఈ పాఠ్యాంశాన్ని బోధించిన తరువాత, విద్యార్థులు అర్థం చేసుకొన్నారో లేదో తెలుసుకోవడానికి ఉపాధ్యాయుడు నిర్మాణాత్మక మూల్యాంకన (formative assessment) ద్వారా క్రింది

పదాల గురించి అడగవచ్చు : వృత్తులు, వేతనాలు, లాభం, అప్పు, ఋణము, అప్పుఇచ్చుట, అప్పు తీసుకొనుట, వ్యవసాయం, కర్మాగారం, కాల్ సెంటర్, రవాణా, వలస.

ఈ ఇతి వృత్తాన్ని పూర్తి చేసిన తరువాత విద్యార్థులు అభ్యాసన ఫలితాల గురించి ఈ మాడ్యూల్‌లో ప్రత్యేకంగా ప్రస్తావించబడలేదు కాని భాగస్వామ్య బోధన వల్ల ఇవి సాధించబడ్డాయి విద్యార్థులు మాటల ద్వారాను, చిత్రాల ద్వారాను చెప్పగలిగారు. వాళ్ళ పాఠశాల కృత్యాల ద్వారా వాళ్ళ మిత్రులు, ఇరుగుపొరుగు, సమాజంలోని వ్యక్తుల వద్దకు వెళ్ళి మాట్లాడడం వల్ల వారి భావ ప్రకటనా నైపుణ్యాలుకూడ అభివృద్ధి చెందినాయి.

## స్వయం మూల్యాంకనానికి కొన్ని ప్రమాణాలు
## (Criteria for Self assessment)

| నేను చేయగలను | కొంతమేర | బాగా | చాలా బాగా | అద్భుతంగా |
|---|---|---|---|---|
| మాడ్యూల్‌ను ఉదాహరణలను ఉపయోగించగలను మరికొంత జోడించగలను | | | | |
| సాంఘిక శాస్త్రంలోని వివిధ విభాగాలను సమన్వయం చేయగలను | | | | |
| సూచించిన కృత్యాలను మరి కొన్నింటిని చేయగలను | | | | |
| పిల్లల భాషలోనికి దీనిని అనువాదం చేయగలను | | | | |
| బోధనాభ్యసన సామాగ్రి తయారు చేయగలను ఉదా : ఆడియో / వీడియో మొదలగునవి | | | | |

## సంప్రదింపు గ్రంథాలు


Learning out comes at the elementary stage (2017) NCERT, New Delhi

Manual for Inservices Education of Teacers and Teacher Educators of Social Sciences : Upper Primary and Secondary Stages.

(2017-18) : Department of Education in Social Sciences, NCERT, New Delhi

Our Pasts - 1 : Text book in History for Class VI (2017), NCERT, New Delhi

Our Pasts - II : Text book in History for Class VII (2017), NCERT, New Delhi

Social and Political Life - I : Text book for Class VI (2015) NCERT, New Delhi

Syllabus for Classes at the Elementary Level, National Curriculam Frame Work 2005, Vol-1 (2006) NCERT, New Delhi

Earth Our Habitat Geography Text book for Class VI, (2006) NCERT, New Delhi

## మాదిరి పార్లమెంట్ / అసెంబ్లీ కృత్యము – ఒక సమగ్ర నమూనా
## (Integrated Exemplar - Mock Parliament / Assembly Activity)

- సభాపతికి కుడివైపు – అధికార పార్టీ సభ్యులు
- సభాపతికి ఎడమ వైపు – ప్రతిపక్ష సభ్యులు






- ముందు వరస సీట్లు ముఖ్యమైన నాయకులకు (సభలోని సభ్యుల సంఖ్యను బట్టి)
- ముందు వరసలో ఎడమవైపు మొదటి సీటు – ఉప సభాపతికి

**పరిచయము :**

సాంఘిక శాస్త్ర అభ్యసనంలో మాదిరి పార్లమెంటు / అంసెబ్లీని ప్రదర్శించడం చాల సహాయకారి. ఇది సాంఘిక శాస్త్ర బోధనను వాస్తవికతకు దగ్గరగా తీసుకొని వెళుతుంది. విద్యార్థులు పార్లమెంటు సభ్యుల లేక విధానసభ సభ్యుల పాత్రను పోషిస్తారు. వారు వేషాలు వేసుకోరు కాని వారి సీట్ల అమరిక ఆయా సభలలోని సీట్ల ఏర్పాటుకు దగ్గరగా ఉంటుంది. ఈ తయారీలో భాగంగా వివిధ సమూహాలకు పార్లమెంటులో వారు నిర్వహించవలసిన పాత్రను నిర్ధారిస్తారు. వారి పాత్రల కనుగుణంగా వారు తగిన ప్రకటనలను ప్రసంగాలను తయారుచేసికొంటారు. విద్యార్థులందరిని సమూహాలుగా విభజించడానికి, వారి పాత్రలను నిర్ధారించడానికి ఒక కాలాంశాన్ని (period) కేటాయించాలి. మాదిరి పార్లమెంట్ ఎక్కడ నిర్వహిస్తారు, ఎవరి స్థానం ఎక్కడ ఈ నిర్ధారణకు ఒక కాలాంశం అవసరం. ఆ తరువాత ఈ మాదిరి పార్లమెంటు నిర్వహణ ద్వారా మనం సాధించవలసిన అభ్యాసన ఫలితాలేమిటి అనేది తెలియజేయడానికి ఇంకో కాలాంశం అవసరం.

ఈ మాదిరి పార్లమెంటును నిర్వహించడం ద్వారా ఉపాధ్యాయుడు చిన్నవయస్సులోని ఈ విద్యార్థులకు సమకాలీన సమస్యలు, సవాళ్ళు, అంశాల గురించి వాళ్ళ అభిప్రాయాలు తెలియజేయడానికి అవకాశం ఇస్తాడు. విద్యార్థులు సమస్యను కలిసి చర్చించడం, సమస్య పై మేథోమథనం చేయడం, ఆ సమస్యల పరిష్కారానికి ప్రణాళిక తయారుచేయడం చేస్తారు. ఈ ప్రక్రియ వల్ల విద్యార్థులు తమ అభిప్రాయాల్ని వ్యక్తం చేయడం, నిర్ణయాలు చేయగలిగే సామర్థ్యాలను పెంచుకోవడం, సహకార భావనను అభివృద్ధి చేసుకోవడం, ఇతరుల అభిప్రాయాలను గౌరవించడం, జట్టు పనిని మెరుగుపరచుకోవడం మొదలైన సామర్థ్యాలను సాధించగలుగుతారు.

## మాదిరి పార్లమెంటు అంటే ఏమిటి?

మాదిరి పార్లమెంటు అంటే పార్లమెంటు / అసెంబ్లీ జరిగే విధానాన్ని అనుకరించడం లేక అలాగే ప్రదర్శించడం భారత పార్లమెంటు వెస్ట్‌మినిస్టర్ పార్లమెంటరీ పద్ధతి లేదా బ్రిటీష్ పార్లమెంటరీ పద్ధతి పై ఆధారపడింది. ఈ కృత్యం సాంఘిక శాస్త్రానికి సంబంధించిన చరిత్ర, భూగోళం, అర్థశాస్త్రం, పౌరశాస్త్రాలకు సంబంధించిన అనేక అంశాలను, సమస్యలను అర్థం చేసుకోవడానికి ఉపయోగించే ఒక విద్యా పరమైన నమూనా సామాజిక ప్రగతికోసం సామాజిక కార్యక్రమాల నిర్వహణ అనేది ఈ ప్రక్రియ మూల సూత్రం.

## లోక్‌సభ గురించిన సాధారణ సమాచారం

లోక్‌సభలో 550 మంది సభ్యులు కూర్చోవడానికి కావలసిన వసతి ఉంది. ఈ సీట్లు 6 బ్లాక్‌లలో ఉన్నాయి. ప్రతి బ్లాక్‌లో 11 వరుసలున్నాయి. సభాపతికి కుడిచేతి వైపునున్న బ్లాక్ - 1లో ఎడమ చేతి వైపునున్న బ్లాక్-6 లో ఒక్కో దానిలో 97 సీట్లు ఉన్నాయి. మిగిలిన 4 బ్లాక్‌లలో ఒక్కోదానిలో 89 సీట్లున్నాయి లోక్‌సభలోని ప్రతిసభ్యునికి ఒక సీటు కేటాయించబడుతుంది. సభాపతి కుర్చీకి కుడిచేతి వైపునున్న సీట్లు అధికార పార్టీకి, ఎడమ వైపునున్న సీట్లు ప్రతిపక్షానికి కేటాయించబడతాయి సభాపతికి ఎదురుగా ఎడమ చేతి వైపునున్న మొదటి వరుస మొదటి సీట్లను ఉప సభాపతికి కేటాయిస్తారు. పార్టీ బలాన్ని బట్టి సీట్లు కేటాయిస్తారు. దీనిలో ఒక పార్టీ యొక్క సంఖ్యా బలం తక్కువగా ఉన్నప్పటికి, ఆ సభ్యుడు స్వతంత్ర సభ్యుడైనప్పటికి సభాపతి తన విచక్షణను ఉపయోగించి సీటు కేటాయించవచ్చు.

## ముఖ్యమైన పదాలు : ఆలోచించండి, ప్రతిస్పందించండి

**లోక్‌సభ :** (దీనిని క్రింది సభ అని, ప్రజా సభ అని అంటారు) : లోక్‌సభ సభ్యులు వయోజన ఓటుహక్కు ద్వారా వారు ఎన్నుకోబడిన నియోజక వర్గానికి ప్రాతినిధ్యం వహిస్తారు. లోక్‌సభ సాధారణ ఎన్నికల తరువాత ఏర్పడుతుంది. ఈ సభ 5 సంవత్సరాలు గాని లేక మంత్రి మండలి సలహా మేరకు రాష్ట్రపతి చే రద్దు చేయబడే వరకు గాని పనిచేస్తుంది.

**సభాపతి :** భారత లోక్‌సభకు అధ్యక్షత వహిస్తారు

**లోక్ సభ నాయకుడు :** ప్రధానమంతి లోక్‌సభ సభ్యుడైతే వారే లోక్‌సభ నాయకునిగా ఉంటారు. ఒక వేళ ప్రధానమంత్రి లోక్‌సభ్యుడు కాకపోతే వారు నియమించిన వ్యక్తే లోక్‌సభ నాయకునిగా వ్యవహరిస్తారు.

**ప్రతిపక్ష నాయకుడు:** అధికారికంగా ప్రకటింపబడిన ప్రతిపక్షానికి నాయకత్వం వహించేవారు ప్రతిపక్ష నాయకుడు లోక్‌సభలో ప్రతిపక్షనాయకునిగా ఉండాలంటే ఆ పార్టీకి 55 సీట్లు (10%) వస్తేనే వీలుపడుతుంది. అప్పుడే ప్రతిపక్ష నాయక హెూదా ఇవ్వబడుతుంది.

**ప్రశ్నావధి (Question Hour) :** ప్రతిరోజు లోక్‌సభ సమావేశమైన వెంటనే ఉండే మొదటి గంట సమయం. ఈ కాలంలో సభ్యులు పరిపాలన పైన, ప్రభుత్వ విధానాలపై మంత్రులను ఏ ప్రశ్ననైనా అడగవచ్చు ప్రతిమంత్రి, ఎవరినైతే ప్రశ్నను అడిగినారో వారు లేచి నిలబడి వారి విభాగానికి సంబంధించిన సమాధానాన్ని చెప్పాలి. జీరో అవర్ (Zero Hour) ప్రశ్నల కాలం అయిపోయి వెంటనే వచ్చే కాలము జీరో అవర్

ఎందుకంటే ఇది 12 గంటలకు ప్రారంభమౌతుంది ఈ కాలంలో సభాపతి అనుమతితో సభ్యులు ముఖ్యమైన ఏ ప్రశ్ననైనా అడగవచ్చు.

**సమస్య – 1 (Issue-1)**

**విషయం – సాంస్కృతిక వారసత్వం పై చైతన్యం**

**ప్రతిపక్ష నాయకుడు : ప్రశ్న**

మన చారిత్రక కట్టడాలు నాశనమౌతున్నాయన్న విషయం ప్రభుత్వానికి తెలుసునా?

కఠినమైన చట్టాల ద్వారా ఉద్దేశ పూర్వకంగా గాని, అనుద్దేశ్య పూర్వకంగా గాని జరిగే ఈ దుశ్చర్యను ఉపేక్షను నివారించగలమా మన సంపన్నమైన సాంస్కృతిక వారసత్వం పై సామాన్య జనంలో చైతన్యం తీసుకొని రావడానికి ఏమి చేయాలి?

**మంత్రి : సమాధానము**

మన చారిత్రక వనరులు చాల దుస్థితిలో ఉన్నాయన్న విషయం ప్రభుత్వానికి తెలుసు. చారిత్రక స్థలాలు, కట్టడాలు, భవనాలు, అనేక రకాలుగా నాశనం చేయబడుతున్నాయి. ఉద్దేశ్య పూర్వకమైన విధ్వంసం నుండి పురాతన భవనాల గోడలపై మామూలుగా రాతలు రాయడం వరకు ఈ చర్యలున్నాయి చాల మందికి ఈ వారసత్వం గురించి చైతన్యం లేదు.

దీనికి సంబంధించి ఇప్పటికే అనేక చట్టాలున్నాయి. ఒక గొప్ప పండితుడు చెప్పినట్లు ఈ చారిత్రక కట్టడాల దురుపయోగాన్ని, కేవలం చట్టాల ద్వారా ఆపలేము. జన సామాన్యాన్ని విద్యావంతులను చేయడం ద్వారా, వారిలో చైతన్యం తీసుకొని రావడం ద్వారా మాత్రమే దీనిని ఆపగలం. ఈ రోజు చాల ముఖ్యమైన విషయమేమంటే ఈనాటి వారి పిల్లలే రేపటి మన ప్రజలు ఈ వనరుల గురించి పిల్లలకు తెలియజేసినట్లైతే వారే వెళ్ళి ప్రజలకు తెలియజేస్తారు, తల్లిదండ్రులకు తెలుపుతారు దీనివల్ల వాటిని నాశనం చేయడం, దోచుకోవడం ఆపి వాటిని రక్షిస్తారు. పాఠ్యపుస్తకాల ద్వారా విద్యార్థులకు చారిత్రక కట్టడాల గురించి తెలియజేయడం జరుగుతుంది వారిని క్షేత్ర సందర్శనలకు కూడ తీసుకువెళుతున్నాము నిర్ధారించిన వారసత్వ సప్తాహముల ద్వారా కూడ కృషి చేయడం జరుగుతున్నది. ఇంతకు మించి మనం విద్య ద్వారా ఏమి చేయలేకపోతున్నాము భారత పురావస్తు శాఖ, ఇతర సంగ్రహాలయాలు మన వారసత్వం యెడల విద్యార్థులలో చైతన్యాన్ని తీసుకొని రావడానికి కొన్ని కార్యక్రమాలు నిర్వహిస్తున్నది. ఎంతో ఎక్కువ సంఖ్యలో నున్న విద్యార్థులలో మన సాంస్కృతిక వారసత్వం యెడల సద్భావాన్ని చైతన్యాన్ని తీసుకురావడానికి ఈ కొద్ది ప్రయత్నం సరిపోదు. ప్రభుత్వ సంగ్రహాలయాలు, విద్యాసంస్థలు, ప్రజాసంఘాలు కలిసి ఈ చైతన్యాన్ని తీసుకొని రావాలి. దీనితో సంబంధం ఉన్న అందరూ కలిసికట్టుగా పనిచేసి ఈ వారసత్వ విద్యను ముందుకు తీసుకొని వెళ్ళాలి. దీనివల్ల విద్యార్థులు చరిత్రను, సమాజాన్ని బాగా అవగాహన చేసుకోవడమేకాక, వాటి యెడల గౌరవ భావాన్ని పెంపొందించుకొంటారు, రాబోయే తరాల కోసం మన వారసత్వాన్ని భద్రంగా కాపాడుతారు.

**సమస్య - 2**

**విషయం - అడవుల విస్తీర్ణ సమస్య**

**ప్రతిపక్ష నాయకుడు :**

అడవుల విస్తీర్ణాన్ని పెంచడానికి భారత ప్రభుత్వం ఏమైనా చర్యలు తీసుకుందా? తీసుకుంటే, ప్రభుత్వం ఏ ప్రయత్నం చేసింది?

**మంత్రి :** సమాధానము (పర్యావరణ, అటవీ, శీతోష్ణ మార్పు శాఖా మంత్రి) ఎ, బి అటవీ విస్తరణ పెంచడానికి, అడవుల పెంపకానికి అనేక కేంద్ర ప్రభుత్వ పథకాలను చేపట్టినది. అవి జాతీయ అటవీ కార్యక్రమం, హరిత భారత ఉద్యమం. ఇవి పర్యావరణ శాఖలో భాగంగానే చేపట్టినాము హరిత భారత కార్యక్రమాల అటవీ విస్తీర్ణాన్ని పెంచడానికి, శీతోష్ణ మార్పుకు ఉద్దేశించబడినది కాగా అటవీ పెంపక కార్యక్రమం ప్రజల భాగస్వామ్యంతో ముందుకు వెళుతున్నది. వీటన్నింటి ఫలితంగా అటవీ, మొక్కల విస్తీర్ణం దేశవ్యాప్తంగా పెరిగినది.

**సమస్య - 3**

**విషయం - వ్యవసాయం**

**ప్రశ్న :** ఇతర దేశాలతో పోలిస్తే మన దేశ వ్యవసాయ ఉత్పత్తి తక్కువగా ఉన్నదా? ఉంటే, వివరాలు తెలియజేయండి.

**సమాధానం :** భారత వ్యవసాయ ఉత్పత్తి వివిధ పంటలలో చాల దేశాల కంటే మెరుగుగానే ఉన్నది. గత 5 దశాబ్దాలలో వివిధ పంటలలో మన ఉత్పత్తి 3 రెట్లు పెరిగింది. మన ఆహార ధాన్యాల ఉత్పత్తి 275.68 మిలియన్ టన్నుల లక్ష్యాన్ని చేరడమనేది ఈ పెరుగుదలను సూచిస్తున్నది. ఇది మన రైతుల ఆదాయాన్ని పెంచడమే కాకుండా మన దేశానికి ఆహార భద్రతను కూడ కల్పించింది.

**ప్రశ్న :** స్వతంత్ర రైతులుగా గుర్తింపబడటానికి, మహిళా రైతులకు గుర్తింపు కార్డు ఇచ్చే ప్రతిపాదన ఏమైనా ఉన్నదా? అలా అయితే వివరాలు తెలియజేయండి.

**సమాధానం :** 2011 జనాభా లెక్కల ప్రకారం మహిళా రైతులను సాగుదారులుగానే గుర్తించడం జరిగింది. మొత్తం సాగుదారులలో వీరిని కూడ కలపడం జరిగింది. మహిళా రైతులకు ప్రత్యేక గుర్తింపు కార్డులిచ్చే ప్రతిపాదన ప్రభుత్వం వద్ద ఏమి లేదు.

విద్యార్థులు అధికార పార్టీ, ప్రతిపక్ష పార్టీలుగా రెండు సమూహాలుగా ఏర్పడతారు. ఒక ప్రతిపక్ష సభ్యుడు ప్రశ్న చెబుతాడు. ఈ విధంగా అందరూ చర్చలో పాల్గొంటారు. ఉపాధ్యాయుడు విద్యార్థుల జ్ఞానాన్ని సమస్యలపై అవగాహనను, వాళ్ళ అభిప్రాయాలను వివరించే తీరును, వారిలో ఉండే సహకార భావాన్ని పరిశీలించి, విశ్లేషిస్తాడు.

## References and Other Suggested Readings (Module 1)


### A. Recent NCERT Publications

*Barkhaa:* A Reading Series for All: Digital Version

*Barkhaa:* A Reading Series for All: Print Version

*Education of Minorities - Policies, Programmes and Schemes* - Frequently Asked Questions (Hindi, English and Urdu)

*Educational Rights of Children with Special Needs* - Frequently Asked Questions (under publication)

*Including Children with Autism in Primary Classrooms:* Teacher's Handbook

*Including Children with Special Needs:* Primary Stage (Hindi and English)

*Including Children with Special Needs:* Upper Primary Stage(Hindi and English)

*Inclusion in Education:* A Manual for School Management Committees (under publication )

*Modules for Enhancement of Quality of Education*– A Training Package

*Tactile Map Book:* Upper Primary Stage

### B. Other interesting resources

http://www.unescobkk.org/education/inclusive-education/resources/ilfe-toolkit/ilfe-toolkitin-bangla/ Toolkit UNESCO: getting all children in school and learningnclusive classroom observation checklist — https://www.bristol.gov.uk/documents/20182/239176/Inclusive+teaching+checklist.pdf/c6e3124e-bb02-4979-8de4-6d31c66dfd53

Inclusive Education - Loreto School, Kolkata — https://www.youtube.com/watch?v=iyKm_QiNlHo

Inclusive Education and Children with Disabilities | UNICEF— https://www.youtube.com/watch?v=rfWhQUz2J70

IInclusive Learning: Everyone's In - Overview — https://www.youtube.com/watch?v=aTXtT05782Y

Summary of the evidence on inclusive education — https://alana.org.br/wp-content/uploads/2016/12 Summary_of_the_evidence_on_inclusive_education.pdf

Video-clip (animation) about the concept of inclusion and inclusive education — https://www.youtube.com/watch?v=MGPDqzhjtj0&t=6s

Video clip about listening to children with disabilities — https://www.youtube.com/watch?v=R-IQaN04PF4

Understanding and responding to children in inclusive classrooms— http://unesdoc.unesco.org/images/0012/001243/124394e.pdf.